కర్నూలు । నంద్యాల
వార్త
10 జూలై, 2024 బుధవారం పేజీలు 4


# నగర అభివృద్ధికి చర్యలు..

**నగరపాలక అధికారులతో మంత్రి టి. జి. భరత్ సమీక్ష**



**కర్నూలు, జూలై 09, ప్రభాతవార్త :** కర్నూలు నగర సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి వర్యులు టి.జి. భరత్ అన్నారు. మంగళ వారం నగరంలోని ప్రభుత్వ అతిథి గృహంలో నగర పాలక సంస్థ అధికారులతో పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ముందుగా నగర పాలక సంస్థ కమిషనర్ ఏ. భార్గవ్ తేజ నగరాభివృద్ధికి సంబంధించి తీసుకుంటున్న చర్యలు, వాటి స్థితిగతులను మంత్రికి వివరించారు. గత నెల 15వ తేదీన నిర్వహించిన సమీక్షలో తీసుకున్న నిర్ణయాల అమలుపై మంత్రి ఆరా తీశారు. అమృత్-2 పథకానికి సంబంధించి మంజూరై, నిలిచిపోయిన జగన్నాథ గట్టు మీద రూ.130 కోట్లతో 50 ఎంఎల్డీ నీటి శుద్ధి కేంద్రం, అలాగే 21 ఈఎస్ఎల్ఆర్ ట్యాంకుల నిర్మాణం, తుంగ భద్ర నది ఒడ్డున రూ.122 కోట్లతో 35 ఎంఎల్టి మురుగు నీరు శుద్ధి కేంద్ర నిర్మాణానికి సంబంధించి టెండర్ల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. నగర ప్రజలకు పూర్తిగా స్థాయిలో తాగునీరు అందించేందుకు కావాల్సిన చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. తాగునీటి సరఫరా సాధ్యమైనంత రాత్రివేళల్లో కాకుండా పగలు సరఫరా చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. కిడ్స్ వరల్డ్ నుంచి ఉస్మానియాకళాశాల మీదుగా కలెక్టరేట్ వరకు పెండింగ్లో ఉన్న రోడ్డు విస్తరణ పనులపై దృష్టి పెట్టాలని, రోడ్డు విస్తరణ బాధితులతో సమావేశం నిర్వహించి, వారికి తగిన న్యాయం చేయాలని అధికారులకు ఆదేశించారు. అలాగే హైదరాబాద్ నుంచి వచ్చే వాహనాలు ఇంటర్నేషనల్ ఫంక్షన్ హాల్ వద్ద యస్ఎపి క్యాంపులో నుంచి బస్టాండ్ సమీపంలో ప్రవేశించేలా రూపొందించిన 60 అడుగుల రోడ్డు విషయమై 2వ పటాలం పోలీస్ అధికారులతో మాట్లాడాలని మంత్రి సూచించారు.

# పారిశుద్ధ్య లోపాన్ని నివారించండి..!

**- స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేయండి**
**- అధికారులను అదేశించిన జిల్లా కలెక్టరు జి రాజకుమారి**

**నంద్యాల, జూలై 9, ప్రభాతవార్త ప్రతినిధిః** రాష్ట్రవ్యాప్తంగా డయేరియా కేసులు నమోదు అవుతున్న నేపథ్యంలో గ్రామాలు, పట్టణప్రాంతాల్లో ఎక్కడా పారిశుద్ధ్యం లోపం లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు జి రాజకుమారి పంచాయితీ, ఆర్డబ్ల్యుఎస్ అధికారులను అదేశించారు. మంగళవారం కలెక్టరు చాంబర్లో తాగునీటి సదుపాయం, పారిశుద్ధ్య లోపాలపై ఆర్డబ్ల్యుఎస్, పంచాయితీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు జి రాజకుమారి మాట్లాడుతూ సాధారణంగా తాగునీటి కలుషితం వల్లే డయేరియా కేసులు నమోదయ్యే ప్రమాదం ఉందని గ్రామాలు, పట్టణాల ప్రాంతంలో ఎక్కడా పారిశుద్ధ్యలోపాలు కలుగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యుఎస్, పంచాయితీ అధికారులను అదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఓఆర్హెచ్ఎస్, పిడబ్ల్యుడి స్కీములు టా ్యంకులను 15 రోజులకోకసారి శుభ్రం చేయడంతో పాటు సంబంధిత తేదిలను బోర్డులపై ప్రదర్శించాలన్నారు. తన అకస్మిక పర్యటనలో తప్పక పర్యవేక్షిస్తానన్నారు. వర్షాకాలంలో మురికి కాల్వల శుభ్రంతో పాటు చెత్తకుంపలు ఉండడం వల్ల దోమలు పెరిగే అవకాశం ఉందని ఎప్పటికప్పుడు చెత్తను డంపింగ్ యార్డుల్లో తరలించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామస్థాయిలో పంచాయితీ సెక్రెటరీలు, ఇఓపిఆర్డీలు బాధ్యతాయుతంగా ఉండి పారిశుద్ధ్య చర్యలను ముమ్మరంగా చేపట్టాలన్నారు. గ్రామాల్లో శిధిలావస్థల్లో ఉన్న ఓ ఆర్ హెచ్ ఎస్, ఇతర నీటి వనరుల మరమ్మత్తులకు సబంధించి ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలు ఇవ్వాలని ఆర్డబ్ల్యుఎస్, పంచాయితీ అధికారులను అదేశించారు. క్షేత్రసా ్థయిలో ఇంజనీరింగ్ సిబ ్బంది విస్తృతంగా తనిఖీలు చేసి పైపులైన్ లీకేజిలను మరమ్మత్తులు గుర్తించి వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. ఎఐబి స్కీం కింద ఆళ్లగడ్డ, ఆత్మకూరు, నందికొట్కూరు ప్రాంతాలలో మంజూరైన మూడు ప్రాజెక్టులలో పనులు మొదలై 15శాతం పూర్తియి మధ్యలో అగిపోయాయని పునరుద్దరణ కొరకు చర్యలు తీసుకుంటానని కలెక్టరు తెలిపారు. జలజీవన్ మిషన్ అమృత్ స్కీంల కింద పెండింగ్లో వున్న పనులను త్వరితగతిన పూర్తిచేసి తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను అదేశించారు. ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ మనోహార్, జిల్లా పంచాయితీ అధికారి మంజులవాణి తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారి ఆచూకి కోసం తల్లడిల్లిపోతున్న.. తల్లిదండ్రులు

- చిన్నారి వాసంతి కోసం పోలీస్లు జాగిలంతో గాలింపు చర్యలు
- చిన్నారి అదృశ్యం కావడంతో గ్రామంలో నెలకొన్న ఉధ్కంట
- ఎక్కడున్నావు తల్లీ .. అనీ కన్నీరుమున్నీరవుతున్న తల్లిదండ్రులు



**పగిడ్యాల, జూలై 9, ప్రభాతవార్త** మంగళవారం నందికొట్కూరు రూరల్ సిఐ విజయభాస్కర్, పట్టణ సిఐ ప్రకాష్ కుమార్, ఆధ్వర్యంలో ముచ్చుమర్రి, జూపాడుబంగ్లా, మిడుతూరు, బ్రహ్మణకొట్కూరు ఎస్ఐలు సిబ్బందితో గ్రామ చుట్టపక్కల ప్రాంతాలలో జల్లెడపట్టారు. ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం సమీపంలో క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. జాగిలంను రంగంలోకి దింపారు. మూడు రోజులుగా వాసంతి ఆచూకి తెలియకపోవడంతో తల్లిదండ్రులు తల్లడిల్లిపోతూ కన్నీరుమున్నీరవు తున్నారు. జాగిలం ఎత్తిపోతల పథకం ఎల్లాల, మసీదు, తిరిగి ఆగిపోయింది. అయితే అక్కడ సమీపంలో క్షుద్రపూజలు చేసిన ఆనవాలు కనబడటంతో పోలీసులు వెనుతిరిగారు. క్షుద్రపూజల కోసం వాసంతిని తీసుకెళ్లారాలేక ఎక్కడికైనా వెళ్లిపోయిందా, వాసంతిపై పలు అనుమానాలు వెళ్లువెత్తుతున్నాయి. ఆత్మకూరు డిఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 6 బృందాలు జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. వాసంతి మిస్టరీని క్షదిస్తామనీ పోలీసు అధికారులు వెళ్లడిస్తున్నారు.





**నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం కొత్త ముచ్చుమర్రి పరిధిలోని కొత్త ఎల్లాల గ్రామానికి చెందిన చిన్నారి వాసంతి (9) ఆదివారం తనతోటి స్నేహితులతో కలిసి పాత ముచ్చుమర్రిలోని పార్క్లోకి ఆడుకోవడానికి వెళ్లి అదృశ్యంమైంది. తల్లిదండ్రులు గాలించినా అచూకి తెలియకపోవడంతో పోలీసులకు ముచ్చుమర్రిపోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై సోమవారం ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి ఎల్లాలకు వెళ్లి తల్లిదండ్రులను ఓదార్చి వారికి అధైర్యపడవద్దని చెప్పారు. పోలీసులు తక్షణమే వాసంతి ఎక్కడుంతో సత్వరమే చర్యలు తీసుకోవాలనీ పోలీసులకు ఆదేశించారు. దీంతో పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు.**

# తెగించి.. కోసుకుపోతున్నారు..!

**- కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న కాపర్ వైర్ దొంగల గ్యాంగ్**
**- నష్టంతో నరకయాతన పడుతున్న రైతులు**



**ఒకసారి కాదు రెండుసార్లు కాదు నిరంతరం వారు అనుకున్నప్పుడు వ్యవసాయ మోటార్కు చెందిన కాపర్ తీగను తెగించి కోసుకుపోతున్న దొంగల గ్యాంగ్. వారిని అడ్డుకునే వారు లేరు. స్వేచ్ఛగా, యథేచ్ఛగా పొలాల్లో సాగునీరు సరఫరా చేసే విద్యుత్ మోటార్ల కాపర్ తీగను దొంగలు బరితెగించి కోసుకు పోతున్నారు. ఈ దొంగలను అదుపు చేసేవారు కనుచూపు మేరలో ఎవరూ లేరా అంటూ రైతన్నలు ప్రశ్నిస్తున్నారు.**



**మిడుతూరు, జూలై09, ప్రభాతవార్త;** పోలీసులు పని ఒత్తిడితో ఈ సమస్యపై పూర్తిస్థాయిలో దృష్టిపెట్టలేని పరిస్థితి. వారు దృష్టిపెడితే గంటల్లో ఈ దొంగలను అదుపులోకి తీసుకోగలరు. తీగ దొంగలు మన చుట్టూ ఉన్నారు. ఈ దొంగల దెబ్బతో రైతుల కంటిమీద కునుకు లేకుండా పోతుంది. తరచుగా కాపర్ తీగ కొనాలంటే నష్టపోతున్న రైతులు నరకం అనుభవిస్తున్నారు. మండలకేంద్రమైన మిడుతూరు నుంచి సుంకేసుల బాట పరిసర ప్రాంతాల్లో రైతులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న దాదాపు 15 సాగునీటి బోర్ల వద్ద మంగళవారం తెల్లవారుజామున కాపర్ తీగను దొంగలు కోసుకొని వెళ్లారు. అయితే ఇది నిన్న ఒక్కటే జరిగిన సంఘటన కాదు. గత కొంత కాలంగా, తరచుగా కాపర్ తీగ చోరీకి గురై రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఒక్కొక్క రైతు తీగ పొడవును బట్టి వేలల్లో నష్టపోవడమే గాకుండా మోటారుకు చెందిన ఇతర పనుల ఖర్చు కూడా భరించాల్సి ఉంటుంది. ఈ తీగలు దొంగలు చట్టుపక్కల ప్రాంతాలకు చెందిన వారు మన చుట్టే తిరుగుతూ ఈ అఘాయిత్యానికి బరితెగిస్తున్నారు. తీగల చోరీతో రైతులు ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితి ఎదుర్కొంటున్నారు. వైర్ల చోరీకి గురైనప్పుడల్లా రైతులు పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేస్తున్నారు. కానీ సరైన ఫలితం దక్కకపోవడంతో రైతులు ఎఫర్యాదు చేయడానికి ఆసక్తి చూపడం లేదు. మేము ఎవరిపై బాధపడాలో, ఎవరిపై కోపం పడాలో అర్థం కావడం లేదని, తీగల దొంగల వల్ల మనశ్శాంతి కరువయియందని, కొత్త తీగలు తెచ్చుకోవడానికి కొత్త అప్పులు చేయాల్సి న పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. దీంతో వ్యవసాయ మోటారు కూడా పొలాల్లో ఏర్పాటు చేయాలంటే ఆందోళన చెందుతు న్నామని రైతులు వాపోతున్నారు. ఎన్నో సంచనాలు సృష్టిస్తున్న దొంగతనాల కేసులను పోలీసులు చేధిస్తున్నారు. ఈ తీగల దొంగలను గుర్తించలేని పరిస్థితుల్లో పోలీసు వ్యవస్థ ఉందని విమర్శించారు. పోలీసులు ఒక్క రెండు రోజులు ఈ సమస్యపై దృష్టి పెడితే నష్టపోతున్న రైతులకు ఉపశమనం కలిగించిన వారు అవుతారన్నారు. మన చుట్టూ దర్జాగా తిరుగుతున్న తీగల దొంగల గ్యాంగ్ను అదుపులోకి తీసుకొని భవిష్యత్లో ఇలాంటి చోరీలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకోవాల్సి న అవసరం ఉందని రైతులు కోరుతున్నారు.

# సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా పరిష్కారం - జిల్లా కలెక్టర్

**: ఏపీఐఐసీ సమస్యలపై సమీక్ష**



**కర్నూలు, జూలై 09, ప్రభాతవార్త :** ఏపీఐఐసీకి సంబంధించిన పెండింగ్ సమస్యలపై సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా పరిష్కరించి, అర్హులైన వారికి అనుమతులు ఇచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ను ఆదేశించారు. కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ఏపిఐఐసి, పరిశ్రమల శాఖ కు సంబంధించిన కార్యక్రమాలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఐఐసీ కార్యక్రమాల గురించి జోనల్ మేనేజర్ సోమశేఖర్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ కు వివరించారు.. కర్నూలు జిల్లాలో ఏపీఐఐసీ కి సంబంధించి 9074.52 ఎకరాల ల్యాండ్ బ్యాంక్ ఉందని, ఓర్వకల్లు ప్రాంతంలో ఏర్పాటు చేసిన పరిశ్రమలు, గుట్టపాడు క్లస్టర్, ఎం ఎస్ ఎం ఈ ల గురించి వివరించారు..ల్యాండ్ బ్యాంక్ కు సంబంధించి ఏ ప్రాంతంలో ఎంత ల్యాండ్ ఉంది అని కలెక్టర్ అధికారులను ఆరా తీశారు..ఓర్వకల్లు పారిశ్రామిక వాడకు నీటి సరఫరా కోసం ముచ్చుమర్రి నుండి మంజూరైన పైప్ లైన్ పనుల పురోగతిని గురించి అడిగి తెలుసుకున్నారు.. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏపిఐఐసి భూములకు సంబంధించి మార్ట్ గేజ్ చేసే ప్రక్రియ పై రాష్ట్ర స్థాయి నుండి ఉత్తర్వులు రూపొందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఐఐసీ జడ్ ఎం నుఆదేశించారు..ఆ మేరకు ఉన్నతాధికారులకు లేఖ రాయాలని సూచించారు.. మ్యూటేషన్ లు ఎవరి పేరుతో ఉండాలో కూడా ఏపీఐఐసీ నే నిర్ణయించాలని కలెక్టర్ తెలిపారు.. ఏపీఐఐసీ కి సంబంధించి ప్రభుత్వం నుండి పెండింగ్ లో ఉన్న సమస్యలపై తనకు సమగ్ర నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.. త్వరలో తాను ఏపీఐఐసీ పరిశ్రమలు,భూములను విజిట్ చేస్తానని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం పరిశ్రమల శాఖ కార్యక్రమాల గురించి ఆ శాఖ జనరల్ మేనేజర్ మారుతి ప్రసాద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన దరఖాస్తులను పథకం గైడ్ లైన్స్ తో పాటు సంబంధిత ఎంపిడిఓలకు పంపించి, సచివాలయ సిబ్బంది ద్వారా వెరిఫై చేయించాలని కలెక్టర్ జి ఎం ను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, డిఆర్ఓ మధుసూదన్ రావు, కర్నూలు ఆర్డీఓ శేషిరెడ్డి, ఏపిఐఐసి జెడ్ఎం సోమశేఖర్ రెడ్డి, పరిశ్రమల శాఖ జిఎం ప్రసాద్, ఓర్వకల్లు తహశీల్దార్ నట్రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో.. భారీవర్షం..!

**- ఉపొంగిన వాగులు, వంకలు**
**- ఊపిరి పీల్చుకున్న అన్నదాతలు**



**పాములపాడు, జూలై 9, ప్రభాతవార్తః** పాములపాడు మండలంలో సోమవారం రాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు భారీవర్షం కురిసింది. మండలంలో 18.8 మి.మి.వర్షపాతం నమోదు అయింది. మండలంలోని వేంపెంటలో గుండలవాగు, ఎదురుగుమ్మ వంక, జూటూరులో ఊటవాగు, చెలిమిల్లిలో సుద్దవాగు, ఇస్కాలలో భవనాశివాగులు ఉధృతంగా ప్రవహించాయి. మండలంలో కురిసిన భారీ వర్షానికి వాగులు, వంకలు ఉపొ ్పంగి ప్రవహించాయి. నల్లమల అటవీ సమీప ప్రాంతం నుంచి ఇస్కాల భవనాశికి వర్షపునీరు ఉధృతంగా రావడంతో సమీప పంట పొలాలు నీట మునిగాయి. అంతేకాకుండా జూటూరు గ్రామ సమీపంలో ఊటవాగు ఉప్పొంగి ప్రవహించడంతో సమీపంలోని జగనన్న కాలనీలోకి వర్షపునీరు వచ్చిచేరింది. దీంతో కాలనీ వాసులు ఇక్కట్లకు గురయ్యారు. ఇదిలా ఉండగా మండలంలో భారీవర్షం కురువడంతో రైతన్నలు ఊపిరి పీల్చుకున్నారు. ఖరీఫ్ సీజన్లో సాగుచేసిన మొక్కజొన్న తదితర పంటలకు భారీవర్షం ఊపిరిపోసింది. ఏది ఏమైనా వరుణుడు కరుణించడంతో రైతాంగం హార్షం వ్యక్తం చేస్తున్నారు.





# రైతుల భూములకు సరైన పరిహారం

**: ఓర్వకల్లు రైతులతో సంయుక్త కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య సమావేశం**



**కర్నూలు, జూలై 9, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వము ఏర్పాటు చేస్తున్న పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ప్రాజెక్టు 765 కేవి కర్నూలు -3 పవర్ లైన్ల నిమిత్తం రైతుల నుండి సేకరించు భూములకు సరైన విలువ కట్టి పరిహారం చెల్లిస్తామని జిల్లా సంయుక్త కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య తెలిపారు. మంగళవారం ఉదయం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో ఓర్వకల్లు మండలము నకు చెందిన రైతులతో సంయుక్త కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య సమావేశం నిర్వహించి కేంద్ర ప్రభుత్వ పవర్ గ్రిడ్ కార్పొరేషన్ టవర్ లు, పవర్ లైన్ లు ఏర్పాట్లు చేయటానికి మరియు కార్పొరేషన్ అవసరాల నిమిత్తం రైతుల భూములు సేకరించ వలసి వస్తున్నదని అందుకుగాను రైతులు సహృదయంతో సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా రైతులు అధిక మొత్తంలో పరిహారం చెల్లించాలని జాయింట్ కలెక్టర్ ను కోరారు.. ఒక టవర్ ఏర్పాటు నిమిత్తం దాదాపు ఏడు సెంట్లు మరియు ఇతర అవసరాల నిమిత్తం దాదాపు అర్థ ఎకరా కూడా సేకరించడం జరుగుతుందని , వీటికి తగిన పరిహారం ఇచ్చే విధంగా, అందరికి మంచి చేసే చర్యలు తీసుకుంటామని రైతులకు జేసీ తెలియజేశారు. ఈ సమావేశానికి పవర్ గ్రిడ్ కార్పొరేషన్ సీనియర్ జనరల్ మేనేజర్ చౌహన్, డీజీఎం జి.నాగరాజు, కర్నూలు ఆర్డిఓ శేషిరెడ్డి మరియు రెవెన్యూ ల్యాండ్ అక్విషన్ అధికారులు పాల్గొన్నారు.

# ఉచిత ఇసుకతో నెరవేరనున్న పేదల సొంతింటి కల

**- ఫ్రీ శాండ్ పాలసీ అమలు చేస్తూ జీవో నంబర్ 43 విడుదల**
**- ఇసుక మాఫియాతో కోట్ల రూపాయలు కొల్లగొట్టిన జగన్రెడ్డి**
**- ఆర్అండ్బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్రెడ్డి**



**బనగానపల్లెరూరల్, జూలై 9, ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నెలరోజుల లోపే సూపర్సిక్స్ పథకాల్లో ఇచ్చిన హామీ మేరకు ఉచిత ఇసుక పాలసీని తీసుకురావడం జరిగిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్రెడ్డి అన్నారు. ఉచిత ఇసుక పాలసీని తీసుకువచ్చినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి మంత్రి బీసీ జనార్దన్రెడ్డి టీడీపీ నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్రీ శాండ్ పాలసీ రాష్ట్ర ప్రగతికి బాటలు వేస్తుందని దీంతో పేదల సొంతింటి కల నెరవేరబోతుందన్నారు. ఫ్రీ శాండ్ పాలసీ అమలు కావడంతో నిర్మాణ రంగం ఊపందుకోవడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. ఏపీ ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని తీసుకురావడం అభినందనీయమని ఈ ఉచిత ఇసుక విధానం వల్ల సామాన్యులకు, కార్మికులకు భారీ ఊరట లభించిందని ఆయన తెలియజేశారు. గడిచిన ఐదేళ్లల్లో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఇసుక మాఫియాతో కోట్ల రూపాయలను కొల్లగొట్టారని ఆయన ఆరోపించారు. గత జగన్రెడ్డి ప్రభుత్వం ఇసుక మాఫియాను నడిపిందని ఒక ఇసుక కుంభకోణం ద్వారానే రూ.50వేల కోట్లు కొల్లగొట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, బనగానపల్లె నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం, ఎస్టీసెల్ కృష్ణ నాయక్ తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఇళ్ల నిర్మాణానికి, లేఔట్లకు అన్‌లైన్ ద్వారానే అనుమతులు

**కోవెలకుంట్ల, జూలై 9,ప్రభాతవార్త**

ఇళ్ల నిర్మాణాలకు, అలాగే లేఔట్లలు ఏర్పాటు చేయాలంటే హుడా ద్వారా అన్‌లైన్ పొందితేనే అనుమతులు ఇస్తారని కోవెలకుంట్ల, మేజరు పంచాయితీ సర్పంచు మెట్ల సరళ, ఉపసర్పంచు జిసిఅర్ సూర్యనారాయణరెడ్డి చెప్పారు. మంగల వారము సామంత్రము కోవెలకుంట్ల పంచాయితీ కార్యాయలంలో ఈఓ గోపినాథ్ అద్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఇందులో ఈఓఅర్డి రాదిక,హుడా అదికారులువిజయరాం, సిహెచ్‌రవి ప్రసాదు, వినయ్ వార్డు మెంబర్లు, పంచాయితీ సెక్రటరీలు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు ఈ సందర్బముగా సభను ఉద్దేశించా ఉపసర్పంచు సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ పట్టణంలో లైఔట్,అలాగే ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలన్నారు. అన్‌లైన్‌లో హుడాకు దరాఖాస్తు చేసుకోవాలని చెప్పారు. అక్కడి నిబందనలు ప్రకారము చలానా చెల్లిస్తేనే ఇక్కడ వాటిని సంబందించిన పత్రాలు అందించడము జరుగుతుందని చెప్పారు. దీని మా పంచాయి తీలకు అదాయము కూడా పెరుగుతుం దని చెప్పారు. అలాగే మా ద్వారా తీసుకున్న కూడా పలు అరోపనలు చేస్తున్నారు. కాని ఇంత వరకు



ఎక్కడైన ఎవరితోనైనా అదనముగా వసూలు చెయ్యలేదన్నారు. అన్నింటికి సంబందించిన వివరాలో ఎప్పుడైన ఎవరు అడిగిన అందిస్తామని చెప్పారు. పంచాయితీకి మూడు సంవత్సరాల నుంఢి ఎలాంటి అదాయు లేదని చివరికి సిబ్బంది జీతాలు చెల్లించడానికి ఇబ్బందులు పడ్డామని చెప్పారు. గ్రామ పంచాయితీ నిదులు వచ్చిన విద్యుత్ పాత బకాయిలకే సరి పోయాని చెప్పారు.ఇక జిల్లా పరిషత్ నుండి కాని శాసన సభ్యులు నిదలు కూడా రాలేదని చెప్పారు.ఇక ఉపాది నిదులు స్వచ్ఛ భారత్ అంబాజిటర్లకు సరి పుచ్చామని చెప్పారు. ఇప్పటి వరకు పంచాయితీకి ఎలాంటి అదాయలేదని చెప్పారు. ఇక పంచాయితీ పరిదిలో ఉన్న నిదులతో సరిపెట్టుతూ అబివృద్ది కొనసాగిస్తున్నామని చెప్పారు. ఇక్కడ పందుల, కుక్కలు సైరవిహారము చేస్తుటే వాటికి ప్రాణహానీ లేకుండా దూర ప్రాంతాలకు తరలించామన్నారు. మంగళవారము గాందీనగరును సందర్శించి రావడము జరిగిందిన అక్కడక్కడ గంతుల, డ్రైనేజి వ్యవస్థ సరిగా లేదని దానికి పరస్కారము మార్గం చూపిస్తామన్నారు. అలాగే ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలు విజయం సాదించి మంత్రి పదవి చేపట్టాన బిసి జనార్ధనరెడ్డి పంచాయితీ ఈబోర్డు తరుపున కలిసి అబివృద్దికి నిదులు విడుదల చేయాలని కోరుతామని చెప్పారు.సర్పంచు మెట్ల సరళ మాట్లాడుతూ నిబందనల ప్రకారము హుడాకు చెలానా కట్టి అనుమతులు పొంది గ్రామ పంచాయితీ అబివృద్దికి సహకరించాలని కోరారు. ఈఓఅర్డి రాదిక మాట్లాడుతు అనదికారికముగా ఉన్న లైఔట ్లను డిమాలిస్ చేస్తామని చెప్పారు. 2016 అగస్టు తర్వాత ఏర్పడిన లైఔట్లలను గుర్తించి వారికి నోటీసులు జారీ చేయడము జరుగుతుందని చెప్పారు. అనంతరము హుడా ప్లానింగ సెక్రటరీలు విజయరాం, సిహెచ్ రవిప్రసాదు, వినయ్‌లు మాట్లాడుతూ ఈ చట్టం 2023 నుండి అమలులో ఉందని కొన్ని కారణాల వల్ల అన్ని చోట్ల అమలు చేయలేదని ఇక నుండి ఇది ఖచ్చితంగా అమలు చేయడము జరుగుతుందని చెప్పారు. 2019 అగస్టు తర్వాత ఏర్పడిన లైఔటల్లు మొత్తం నిబందనులకు విరుద్దంగా ఉంటే వాటిని డిమాలిస్ చేస్తామని చెప్పారు. అక్కడ ఇంతకు మునుపే ఇళ్ల నిర్మాణము జరిగి ఉంటే ఎలా అంటు వార్త ప్రశి ్నంచగా ఇల్ల నిర్మాణము సమయంలో అనుమతులు తీసుకోక పోతే నోటీసులు ఇచ్చి కోర్టు ద్వారా ముందుకు వెళ్లడము జరుగుతుందని చెప్పారు.

## తైక్వాండో పోటీలలో ప్రతిభ సాధించిన విద్యార్థులు

**ఆత్మకూరు జూలై09,ప్రభాతవార్త:** తైక్వాండో పోటీలలో నంద్యాల జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రగతి హైస్కూలు విద్యార్థులను కరస్పాండెంట్ శంకుతల, రాఘవకృష్ణలు అభినందించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎస్.అత్తాఫ్‌హుసేన్ ప్రథమ స్థానం, ఆసిఫ్ ద్వితీయ స్థానం, ఎస్.ఆకాస్ తృతీయ స్థానం సాదించడం జరిగిందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు శారీరక శ్రమ ద్వారా విద్యార్థుల మానశిక వికాసం అభివృద్ది చెందునని పేర్కొన్నారు. మున్ముందు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యానీయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గోన్నారు.

## ఉపాధ్యాయుల కొరతపై ప్రభుత్వం దృష్టి సారించాలి..

**కోసిగి, జూలై 9, ప్రభాతవార్త**

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నెలకున్న ఉపాధ్యాయుల కొరతపై ప్రభుత్వం దృష్టి సారించాలని, ముఖ్యంగా ఏకోపాధ్యాయ పాఠశాలల్లో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల్‌ను నియమించాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(డిటిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు కరెకృష్ణ, జిల్లాఅధ్యక్షులు వెంకటరాముదులు డిమాండ్ చేసారు..మంగళవారం మండల పరిధిలోని పల్లెపాడు, చింతకుంట, దుద్ది, కందుకూరు, అర్లబండ పాఠశాలల్లో పలువురు ఉపాధ్యాయులచే డిటిఎఫ్ సభ్యత్వ నమోదును నిర వ్హించారు.. ఈ సందర్బంగా డిటిఎఫ్ నాయకులు కరె కృష్ణ, వెంకటరాముదులు మాట్లాడుతూ గత సంవత్సరం నుంచి పెండింగ్‌లో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలు నిర్వహించడానికి పాఠశాల నిర్వహణ నిధులను మంజూరు చేయాలన్నారు.. ముఖ్యంగా మారు మూల ప్రాంతాలలో ఉన్న పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని, అయితే డీఎస్సీ ఆలస్యం అవుతున్న కారణంగా పాఠశాలల్లో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్‌లను వెంటనే నియమించాలన్నారు..అంతేకాక 1998, 2008 డీఎస్సీ ద్వారా నియమించచిన ఎంటీఎస్ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని, ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లకు 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేసారు..117 జీవోను రద్దు చేస్తామని గతంలో హామీ ఇచ్చారని, అది వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాని డిమాండ్ చేసారు..నెలకు ఒకసారి ప్రమోషన్లు ఇవ్వాలని విద్యావ్యవస్థలో జీవో ఉందని, గత సంవత్సర కాలంగా ప్రమోషన్లు నిలిచిపోయాయని వెంటనే ఆ జీవోను అమలు చేయాలని కోరారు..ఇక తెలుగు రాష్ట్రాల్లో తెలుగు మీడియానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలుగు మీడియం కూడా కొనసాగించి పెండింగ్‌లో ఉన్న తెలుగు, హింది స్కూల్ అసిస్టెంట్‌లకు పదోన్నతులను కల్పించాలని డిమాండ్ చేసారు..ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ జిల్లా కార్యదర్శులు గంగాధర్, రామన్న, మండల బాధ్యులు వెంకటలక్ష్మి, ఖాజాబంద, ఖాజా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు..

## భారీ వర్షంతో జలమయం అయిన కాలనీల పరిశీలన

**కాలనీలో నిల్వ ఉన్న వర్షపు నీరు తొలగింపు**

**ఆత్మకూరు జూలై09,ప్రభాతవార్త:** పట్టణంలో గత రాత్రి కురిసిన భారీ వర్షానికి గుండ్లకమ్మవాగు వెంబడి ఉన్నటువంటి లక్ష్మినగర్, ఏకలవ్యనగర్, ఇందిరానగర్, గరీబ్‌నగర్ కాలనీలు జలమయం కావడంతో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంఏ రషీదు, మున్సిపల్ కమీషనర్ హరిప్రసాద్‌లు పరిశీలించి కాలువలను, చెత్తచేదారం, పిచ్చిమొక్కలను జెసిపి ద్వారా తొలగించి వర్షపు నీరు వెళ్లే విదంగా చేయడంతో నీళ్ల తగ్గుముఖం పట్టడం జరిగింది. వీరి వెంటా మున్సిపల్ ఏఈ షాకీర్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ జీవన్ కుమార్, సిబ్బంది రాజేష్, మున్సిపల్ కౌన్సిలర్ 11వ వార్డు షపివుల్లా, 19వ వార్డు ముర్తుజావలి, నాయకులు, తదితరులు ఉన్నారు.

## యుపి స్కూళ్లలో 9,10 తరగతులు నిర్వహిస్తున్న సంస్థలపై చర్యలు తీసుకోవాలి

**ఆత్మకూరు జూలై09,ప్రభాతవార్త:** పట్టణంలోని ఆదిత్య, కేరళ మోడల్ స్కూలు, ఆలెక్సా యుపి స్కూలలో 9,10 తరగతులు నిర్వహిస్తున్నారని, సీజ్ చేయాలని ఏఐఎస్ఏ జిల్లా కార్యదర్శి నాగార్జున అన్నారు. మంగళవారం పట్టణంలో ఎంఈఓలు బాలాజినాయక్, సురేష్‌లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ప్రభుత్వ నిబందనలకు విరుద్దంగా ప్రభుత్వం నుండి కేవలం అప్పర్ ప్రైమరి స్కూలు మాత్రమే అనుమతులు కలిగి హైస్కూలు 9,10 తరగతులు నిర్వహిస్తూ విద్యార్థుల జీవితాలలో చెలగాటం ఆడుతున్నారని తెలిపారు. త్రాగునీరు, శానిటరి, సౌండ్, నో అబ్జెక్షన్ సర్టిపికేట్, పార్కింగ్, ఫైర్ పర్మిషన్ అనుమతులు లేకుండా, రేకుల షేడ్లలో విద్యను బోదిస్తూ వేల పీజులు దోపిడి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసా జిల్లా ఉపాధ్యక్షుడు వర్దన్ పాల్గోన్నారు.

## గర్బవతులు ప్రతినెల వైద్య పరీక్షలు చేయించుకోవాలి

**ఆత్మకూరు జూలై09 ,ప్రభాతవార్త:** గర్బవతులు క్రమం తప్పకుండా ప్రతినెల వైద్య పరీక్షలు చేయించుకోవాలని బైర్లూటి వైద్యాధికారి పవన్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బైర్లూటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గర్బవతులు వైద్య పరీక్షలు చేయించుకోని, పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. 67మంది గర్బవతులకు హీమోగ్లోబిన్, హైచ్ఐవి, హైపటైటిస్ బి, విడిఆర్ఎల్, మూత్ర పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రమాదానికి గురికాగల ఇద్దరు గర్బవతులను మెరుగైన వైద్య చికత్స కోసం కర్నూలుకు పంపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ రవణమ్మ, ల్యాబ్ టెక్నిషియన్ సోమేశ్వరి, ఆరోగ్య కార్యకర్తలు బేబి, జ్యోతి, ఆశా కార్యకర్తలు, ఆయా గ్రామాల గర్బవతులు పాల్గోన్నారు.

## ఎండుతున్న పంటలకు జీవం పోసిన వర్షం

**: మండలంలో 80.5 మిమీల వర్షపాతం నమోదు**

**కొత్తపల్లి,జూలై9,ప్రభాతవార్త :** మండలంలో గత కొన్ని రోజులుగా వర్షాలు లేక ఎండుముఖం పడుతున్న ఆరుతడి పంటలకు సోమవారంరాత్రి కురిసిన వర్షం జీవం పోసిందని రైతన్నలు ఆనందం వ్యక్తంచేశారు.మండలంలోని నాగంపల్లి,కొక్కెరంచ,ఎదురుపాడు,జడ్డువారిపల్లె గ్రామాలలో సోమవారం రాత్రి అంతంత మాత్రంగానే వర్షం కురిసింది.అలాగే మండలంలోని ఎర్రమఠం,ముసలిమడుగు, గుమ్మడాపురం,శివపురం,సింగరాజుపల్లె,గోకవరం,లింగాపురం,వీరాపురం,గువ్వలకుంట్ల,పాలెం చెరువు,బండినాయిని పాలెం,బావాపురం,దుద్యాల,నందికుంట గ్రామాలలో సోమవారం రాత్రి నుంచి మంగళవారం తెల్లవారుజాము వరకు భారీ వర్షం పడింది.వర్షం కారణంగా అయా గ్రామాలలో విద్యుత్ సరాఫరా నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు పడ్డారు.అయా గ్రామాలలో ఎక్కడ చూసిన పంటపొలాల్లో వర్షపు నీరు దర్శనమిస్తుంది.మండలంలో 80.5మి.మీల వర్షపాతం నమోదు అయిందని తెలిపారు.

## పత్తి పంటను పరిశీలించిన ఆర్ఏఆర్ఎస్ శాస్త్రవేత్తలు

**గడివేముల, జూలై09, ప్రభాతవార్త;** మండలంలోని తిరుపాడు గ్రామంలో సాగుచేసిన పత్తి, మినుము, మొక్కజొన్న, సోయాబీన్ తదితర పంటలను మంగళవారం నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త శివరామకృష్ణ, ఎస్ఆర్ఎఫ్ హర్షవర్ధన్, ఏఓ హేమసుందర్‌రెడ్డి పరిశీలించారు. ఇందులో పత్తి పంటలో పచ్చదోమను గుర్తించారు. అలాగే సోయాబీన్, మినుము పంటల్లో ఆకుతొలుచు పురుగు గమనించారు. వీటి నివారణకు వేపనూనె 5 ఎం.ఎల్. ఒక లీటర్‌నీటికి, వర్షాభావ పరిస్థితుల వల్ల బెట్టను అధిగమించేందుకు 10 శాతం యూరియాను పిచికారి చేయాలని సూచించారు. వ్యవసాయశాఖకు సంబంధించి పీఎం కిసాన్, కౌలుకార్డులు, ఆర్‌బీకేల్లో ఎరువుల లభ్యత, పాడిపంటల మాసపత్రిక కొనుగోలు, గడివేముల మండలానికి 588 మట్టి నమూనాలను సేకరించాల్సి ఉందన్నారు. వాటిపై రైతులకు అవగాహన కల్పించారు.

## నీట్ పేపర్ లీకేజ్‌పై రాష్ట్రపతి స్పందించాలి

**కర్నూలు విద్య, జూలై 9, ప్రభాతవార్త:** నీట్ పేపర్ లీకేజ్‌పై రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ స్పందించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) జిల్లా ప్రధాన కార్యదర్శి బి మహేంద్రబాబు డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలో నీట్ విద్యార్థులతో కలిసి పిడిఎస్‌యు అధ్వర్యంలో రాష్ట్రపతికి పోస్టు కార్డు ద్వారా లేక పంపడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజ్‌తో విద్యార్థులు తీవ్ర అందోళన చెందుతున్నా కూడ కేంద్రప్రభుత్వం మాత్రం నీట్ విద్యార్థుల పట్ల నిరంకుశ వైఖరి వ్యవహరిస్తుందన్నారు. కేంద్రప్రభుత్వం నీట్ పరీక్ష పేపర్ లీకేజీ ప్రధాన కారకులను శిక్షించకుండా ఏదో సంబంధం లేని వ్యక్తులను అరెస్టు చేశామని గొప్పలు చెప్పుకుంటుందన్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీసంస్థ పేపర్ లీకేజి చేసి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు. తక్షణమే ఎన్‌టిఏని రద్దుచేయాలని రాష్ట్రపతిని డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజిని వ్యతిరేకిస్తు అందోళన చెస్తున్న వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని వారు తెలిపారు.లీకేజి ప్రధాన కారకులైన కేంద్ర విద్యాశాఖ మంత్రిని తక్షణమే బర్తరఫ్‌చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు రమణ, నాయకులు తేజ, అఫ్రిద్, రాజు, లక్ష్మణరావు, శివ ప్రసాద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

**-పర్యావరణాన్ని పరిరక్షించేందుకు తమవంతు బాధ్యతగా భావించాలి**

**కర్నూలు మున్సిపల్, జూలై 9, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలోని స్థానిక శ్రీనగర్ కాలనీలోని ఉన్న శ్రీ చైతన్య కె4 పాఠశాలలోని విద్యార్థులు పర్యావరణాన్ని పరిరక్షించేందుకు తమవంతు బాధ్యతగా భావించి ర్యాలీని చెప్పట్టడం జరిగింది. కార్యక్రమంలో ఏజీఎం సురేష్ విద్యార్థులకు పర్యావరణం పరిరక్షణ బాధ్యత ప్రతిఒక్కరిదని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ రామాంజనేయులు, స్కూల్ విద్యార్థిని విద్యార్థులతో క్లీన్ మరియు గ్రీన్ గురించి ర్యాలీ నిర్వహించి పర్యావరణాన్ని గురించి స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ సుహాషిని మాట్లాడుతూ ప్రతిఒక్కరు మీ పుట్టిన రోజుకు ఒక మొక్క నాటితే చాలు అని విద్యార్థులకు అవగాహన కల్పించారు.అనంతరం స్కూల్ అవరణలో మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో కో-ఆర్డినేటర్ నాగేశ్వర్‌రావు, చైతన్యస్కూల్ ప్రిన్సిపాల్ సుహాసిని, డీన్ మహమ్మద్ వుశేన్,స్మార్ట్ లివింగ్ ప్రొ గ్రామ్ ఇంచార్జీ ప్రతిమ ఉపాధ్యాయులు నాగలక్ష్మీ, స్వాతి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులందరు పాల్గొని ర్యాలీని జయప్రదం చేశారు.

## ఆర్జేడిగా డిఈఓ బాధ్యతలు స్వీకరణ

**నంద్యాల విద్య, జూలై 9, ప్రభాతవార్త:** రాయలసీమ జిల్లాల నూతన ప్రాంతీయ సంయుక్త సంచాలకులు (ఆర్జేడి)గా కర్నూలు డిఈఓ కె సామ్యూల్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈపదవిలో వున్న రాఘవరెడ్డి అవినీతి ఆరోపణలపై ప్రభుత్వం విచారణాధికారిగా పాఠశాల విద్యా అదనపు డైరెక్టరు ప్రసన్నకుమార్‌ను నియమించింది. విచారణలో ఆర్జేడిగా ఉంటే బాధితులు భయపడి విచారణకు ముందుకు వచ్చే అవకాశం లేదనే సందేహాలు తలెత్తడంతో బాధ్యతల నుంచి తప్పిస్తేనే న్యాయం జరుగుతుందని బాధితులు ప్రభుత్వం దృష్టికితెచ్చారు. ఈవిషయంలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి సైతం పట్టుదలతో ఉండడం విశేషం. ఈనెల 15, 16న రాఘవరెడ్డిపై విచారణ చేసేందుకు ఉన్నతాధికారులు రానున్నట్లు సమాచారం.

## కౌలు రైతులను గుర్తించండి - ఏఓ అక్బర్‌బాష

**వెల్దుర్తి,జూలై9,ప్రభాతవార్త :** మండలంలోని గ్రామాల్లో అర్హ లైన కౌలు రైతులను గ్రామ వీఆర్వోల సమన్వయంతో గుర్తించి కౌలు కార్డులు జారీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి (ఏఓ) అక్బర్‌బాష తెలిపారు.స్థానిక ఆర్‌బికెలో మంగళవారం ఏఓ గ్రామస్థాయిలో విధులు నిర్వహిస్తున్న రైతు సేవా కేంద్రముల సిబ్బందితో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ కౌలురైతులకు కార్డులు ఇవ్వడం వల్ల భూ యజమానులకు ఎటువంటి నష్టం జరగదన్నారు.కౌలురైతులు కార్డు పొందడం వల్ల వ్యవసాయ రాయతీ పథకాలకు అర్హులవుతారన్నారు.కౌలుపై భూములు సాగుచేస్తున్న రైతులు మీ గ్రామంలోని రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి కౌలుకార్డులకు ధరఖాస్తు చేసుకోవాలని ఏఓ సూచించారు.మండలంలోని అన్ని రైతుసేవా కేంద్రాల్లో ఉచితంగా ప్రభాత్(ఎన్‌డిఎస్‌హెచ్ 1012) రకానికి చెందిన పొద్దుతిరుగుడు విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు.కావలసిన రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఇఓ విలసిత,ఆర్‌బికె సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యాహక్కు చట్టంపై న్యాయస్థానాన్ని ఆశ్రయించడానికి ప్రణాళిక

**నంద్యాల విద్య, జూలై 9, ప్రభాతవార్త:** విద్యాహక్కు చట్టం 2009 పటిష్టంగా అమలు చేయకుండా రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, వీరికి తోడుగా అయా జిల్లాల విద్యాశాఖాధికారులు చట్టాలు నిర్వీర్యం చేస్తున్నారని రాష్ట్ర దీనిపై ముఖ్యమంత్రికి ఉత్తరం రాస్తు నా ్యయస్థానాన్ని ఆశ్రయించనున్నట్లు రాష్ట్రతల్లిదండ్రుల కమిటీ అధ్యక్షులు శిఖరం నరహరి, కార్యదర్శి ఈశ్వరయ్య, గౌరవ అధ్యక్షులు కోటారెడ్డి మల్లిరెడ్డి, నంద్యాల జిల్లా సభ్యులు జవహర్ నాయక్, జయప్రకాష్, శివశంకర్, చంద్రశేఖర్‌లు తెలిపారు. రాష్ట్రంలోని పలు జిల్లాల సభ్యులు ముఖ్యమంత్రికి వినతిపత్రాన్ని కూడ అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యాహక్కు చట్టం సమగ్రంగా అమలు చేయాలని వారు కోరారు. గత మూడు రోజులుగా విద్యాహక్కుచట్టంపై జిల్లాలోను,మండలాల్లోని అధికారులకు వినతిపత్రాలు సమర్పించడం జరిగిందన్నారు. చట్టానికి వ్యతిరేకంగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, ఇతర ఫీజులు చెల్లించాలని ఒత్తిడి తీసుకువస్తున్నారని ఆరోపించారు. తల్లిదండ్రులతో చట్టవ్యతిరేకంగా చైల్డ్ ప్రొటెక్షన్ యాక్టుకు విరుద్దంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై చట్టపరమైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆ పాఠశాలల గుర్తింపును రద్దుచేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును కాపాడాల్సిందిగా ముఖ్యమంత్రికి విద్యాశాఖమంత్రికి రాష్ట్ర విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ కోరుతున్నారు. కార్యక్రమంలో కర్నూలు జిల్లా సభ్యులు సత్యనారాయణ, వుశేని, నాగ సైదయ్య, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## 58వ సర్వేర్ల దినోత్సవం

**నందవరం, జూలై 9, ప్రభాతవార్త:** సర్వేర్ పట్టాభి రామయ్య 58వ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రమైన రెవిన్యూ కార్యాలయంలో మండల రెవిన్యూ అధికారి ఓబులేసు అధ్వర్యంలో డిప్యూటి తహశీల్దార్ వహబ్, మండల సీనియర్ సర్వే అక్బర్ బాషా, ఆర్ఐ జెర్మియా సర్వేర్ల దినోత్సవం జరుపుకున్నారు. ముందుకు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి తీపి రొట్టెను కత్తిరించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ రైతు పొలాలకు పనికిపోతే కూలి ఏవిధంగా ఇచ్చేవారో ప్రభుత్వం కూడ సర్వేర్ అనే అధికారికి సర్వేకి వెళ్లినప్పుడు మాత్రమే వేతనం చెల్లించేవారు అయితే పట్టాభి రామయ్య స్వయం కృషితో ప్రభుత్వాలపై పోరాటం చేసి అన్నిశాఖల అధికారుల వేతనాలను ఏవిధంగా చెల్లిస్తారో అదేవిధంగా సర్వేర్ల వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాలపై పోరాటం చేశారు. ఆ పోరాటలకు అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు దిగివచ్చి సర్వేర్లకు నెలసరి వేతనం అందించారన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ జనార్ధన్‌స్వామి, జూనియర్ అసిస్టెంట్ కిషోర్‌బాబు, రామాంజనేయులు, ఉరుకుంద, శేఖర్, ప్రవీణ్, హనుమంతు, చంద్రశేఖర్, రాజేష్, ప్రసాద్, సోయా సుల్తానా, అశ్విని, జ్యోతి, నరసింహులు, రంగస్వామి, విఏఏలు తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో ఆర్‌టిసి స్థలానికి అద్దె ప్రాతిపదికన టెండర్

**వెల్దుర్తి,జూలై9,ప్రభాతవార్త**

వెల్దుర్తి ఆర్‌టిసి బస్‌స్టేషన్ పరిధిలోని 4501చదరపు అడుగులు(0.93) విస్తీర్ణం గల ఖాళీ స్థలం నందు అనుమతించబడిన వ్యాపారం 15 సంవత్సరాల కాల వ్యవధితో నిర్వహించుకొనుటకు(అద్దె ప్రాతపదికన) టెండర్లను పిలువడమైనదని డోన్ ఏపిఎస్‌ఆర్‌టిసి డిపో మేనేజర్ శశిభూషణ్ తెలిపారు.వెల్దుర్తిలోని కొత్తబస్‌స్టేషన్‌లో ఆర్‌టిసి స్థలాన్ని ఆయన మంగళవారం ఆర్‌టిసి సిబ్బందితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెండర్ల ప్రక్రియ ఈనెల 2న ప్రారంభమైందని,ఇదే నెల16వ తేది సాయంత్రానికి ముగింపు తేది అన్నారు.టెండర్ల ఖరారు తేదిని 18వ తేది ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉంటుందన్నారు.స్థలం కడప ఎగ్జిక్యూటివ్ కార్యాలయంలో అని తెలిపారు.ఈ విషయంపై ఔత్సాహిక వ్యాపారస్తుల అవగాహన సదస్సును డోన్ ఆర్‌టిసి డిపో నందు ఈనెల10న నిర్వహిస్తున్నామని డిఎం పేర్కొన్నారు.

## కొడుదల పుల్లారెడ్డి ఔదార్యం

**- విద్యార్థులకు పలకలు, పెన్సిళ్ల పంపిణీ**

**బనగానపల్లెరూరల్, జూలై 9, ప్రభాతవార్త:** శ్రీ విష్ణు ఫౌండేషన్ అధినేత కొడుదల పుల్లారెడ్డి మరొకసారి తమ ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. శ్రీ విష్ణు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక కస్బా పాఠశాలలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుంకన్న అధ్యక్షతన విద్యార్థులకు పలకలు, పెన్సిళ్లు కొడుదల పుల్లారెడ్డి ఉచితంగా అందజేశారు. ఈ సందర్బంగా పుల్లారెడ్డి మాట్లాడుతూ శ్రీ విష్ణు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఇందులో భాగంగానే నేడు విద్యార్థులకు పలకలు, పెన్సిళ్లు తదితర వస్తువులను అందించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు సుంకన్న మాట్లాడుతూ విద్యార్థులకు ఏదైనా ఒక సహాయం అందించాలని కొడుదల పుల్లారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన ఆయన విద్యార్థులకు అవసరమయ్యే పెన్నులు, పెన్సిళ్లు తదితర సామాగ్రిని అందజేసి తమ దాతృత్వ స్వభావాన్ని చాటుకున్నారని ఆయన కొనియాడారు. తదనంతరం పుల్లారెడ్డిని ఉపాధ్యాయుల బృందం శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది నాగేంద్రారెడ్డి, విక్రమ్‌రెడ్డి, గుండం విజయనాగేశ్వరరెడ్డి, ఉపాధ్యాయులు సత్యప్రకాష్, నాగరాజు, పుష్పలత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 16న వేలంపాటలు

**ఆదోని,జూలై 9,ప్రభాతవార్త :** పట్టణంలోని ఝాన్సీ లక్ష్మీభాయి కూరగాయల మార్కెట్,పశువుల సంత,గొర్రెల సంతకు సంబంధించి 2024-25సంవత్సరానికి సుంకం వసూలు చేసుకొనుటకు ఈ నెల 16వ తేదీన వేలంపాటలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ రామచంద్రరెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఝాన్సీ లక్ష్మీభాయి కూరగాయల మార్కెట్,పశువుల సంత,గొర్రెల సంతకు సంబంధించి 2024-25సంవత్సరానికి వేలంపాటలు గత నెల 27వ తేదీన జరగాల్సి ఉండగా కొన్ని అనివార్య కారణాల వల్ల వాయిదా వేయడం జరిగిందన్నారు. తిరిగి బహిరంగ వేలం ఈ నెల 16న ఉదయం 11గంటలకు మున్సిపల్ కార్యాలయం నందు వేయబడునని తెలియజేశారు. కావున పాటదారులు వేలంలో పాల్గొనాలని కోరారు.

## వారాహి అమ్మవారికి ప్రత్యేక పూజలు

**నందికొట్కూరు,జూలై 9,ప్రభాతవార్త:** పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరీ ఆయంఒ వారాహి నవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి. మంగళవారం నవరాత్రులో భాగంగా నాలుగవ రోజు అమ్మవారు కిరాతకవారాహి(మహేశ్వరి)రూపంలో అమ్మవారు భక్తులకు దర్శన మిచ్చారు. ఉదయం నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కుంకుమార్చనలు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యం సంఘం మరియు మహిళా సంఘం సభ్యులు అధిఖ సంఖ్యలో పాల్గొన్నారు.

## నిత్య అన్నదాన పథకంనకు దాతలు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు,జూలై09,ప్రబాతవార్త**

శ్రీశైలం మహాపుణ్యక్షే త్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన వితరణ పథనకంనకు తెలంగాణా రాష్ట్రం హదరబాద్ వాస్తవ్యులు కె.వినోద్‌కుమార్ కుటుంబ సభ్యులు రూ.1,00,000/-ల విరాళంను పర్యవేక్షకులు హిమబిందుకు దాతలు మంగళవారంనాడు అందజేసారు.ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకొని అనంతరం దాతలు విరాళంను అందజేసారు.తదుపరి దాతలకు శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రములతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అందజేసి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను భహుకరించారు.

## భ్రమరాంబాదేవి అమ్మవారికి సారె సమర్పణ

**శ్రీశైలంప్రాజెక్టు,జులై09,ప్రభాతవార్త**

శ్రీశైల భ్రమరాంబాదేవి అమ్మవారికి అషాడమాసం సందర్బంగా మంగళవారంనాడు శ్రీకృష్ణ దత్తసాయి సేవాసమితి ఆధ్యక్షురాలు సాహితీరెడ్డి ఆధ్వర్యంలో ఆ సమితి సభ్యులు మరియు శివసేవకులు మొత్తం 200 మంది భక్తులు శ్రీ భ్రమరాంబాదేవి అమ్మవారికి సారె సమర్పించారు.ఈ సమర్పణలో పసుపు,కుంకుమ,పలు రకాల పూలు,పండ్లతో సారెను సమార్పించారు.శ్రీ మల్లికార్జున స్వామివారికి,బయలు వీరభద్రస్వామివారికి,సాక్షగణపతిస్వామిరికి,పలు ఉపాలయాల దేవతామూర్తులకు వస్త్రాలను కూడా సమర్పించారు.ఈ సందర్బంగా ఆధ్యక్షురాలు సాహితీరెడ్డి మాట్లడుతూ తమకు ఈ సారె సమర్పణ చేయడం అనే భాగ్యం తమకు దక్కడం ఎంతో అదృష్టంగా బావించడం జరుగుతుందని అన్నారు.ఇలా కైలాసంలో ఉన్నావారందరికి ఆ దేవదేవుని చల్లని అశ్శీర్వాదాలు ఉండాలని అదేవున్ని కోరుకోవడం జరిగిందని తెలిపారు.

## ఆర్థిక బకాయిలపై శ్వేతపత్రం ప్రకటించాలి

**- ఎస్టీయూ నాయకుల డిమాండ్**

**ఆదోనిలీగల్, జూలై09, ప్రభాతవార్త;** స్థానిక నెహ్రూ మెమోరియల్ పురపాలక ఉన్నత పాఠశాలలో జిల్లా కౌన్సిలర్ జాన్ విక్టర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎస్టీయూ రాష్ట్ర సహాధ్యక్షులు సి.నాగరాజు, రాష్ట్ర కౌన్సిలర్ జి.వీరచంద్రయాదవ్, పట్టణాధ్యక్షులు కె.రవి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల ఆర్థిక బకాయిలపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లకు రావాల్సిన పీఆర్‌సీ బకాయిలు, డీఏ బకాయిలు, పీఎఫ్, ఏపీజీఎల్ఐ బకాయిలపై శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. అలాగే త్వరలోనే అన్ని బకాయిలను మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ పట్టణ ప్రధాన కార్యదర్శి భీమరాజు, ఎస్టీయూ జిల్లా నాయకులు లొక్యానాయక్, ప్రసాద్, ప్రహ్లాద, ఉరుకుందప్ప, విజయ్, మారయ్య, సుధాకర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## వరి పంట చిరుసంచుల పంపిణి

**నందికొట్కూరు,జూలై 9,ప్రభాతవార్త:** జిల్లా ఏరువాక కేంద్రం నంద్యాల ఆధ్వర్యంలో నందికొట్కూరు మండలం మల్యాల, మిడుతూరు మండలం మాసాపేట గ్రామాల రైతులకు వరి పంటలో బి.పి.టి.-5204 రకానికి ప్రత్యామ్నాయంగా అధిక దిగుబడినిచ్చే రకాలు అయిన బి.పి.టి.-3082 మరియు బి..పి.టి.2782 అనే రకాలను రైతులకు ప్రిన్సిపల్ సైటింస్ట్ మరియు కో-ఆర్డీనేటర్ డా.ఏ.రామకృష్ణరావు, ఏడిఏ విజయ్‌శేఖర్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండ వ్యవసాయశాఖ అధికారులు, రైతు సేవా కేంద్రాల విఏఏలు, రైతులు పాల్గొన్నారు.

## శ్రీశైలక్షేత్ర పాలకుడికి ప్రదోషకాల అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు,జూలై09,ప్రభాతవార్త**

శ్రీగిరిక్షేత్రంలో లోక కల్యాణం కోసం దేవస్థానం మంగళవారంనాడు సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం,అర్చనలను నిర్వహించడం జరిగింది.ముఖ్యంగా ఆగమసంప్రదాయాయంలో క్షేత్రపాలక పూజకు చాల విశేషస్థానం ఉంది.క్షేత్రపాలకుడు పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయబాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు.ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోశాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి.అదేవిధంగా సంతానం,ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి.ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ,బిల్వోదకం,గందోధకం, పుష్పోదకం, శుద్దజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరిగింది.

## పెద్దకడుబూరులో నేను బడికి పోతా..!

**పెద్దకడుబూరు,జూలై 9,ప్రభాతవార్త**

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నేను బడికి పోతా కార్యక్రమం పెద్దకడుబూరు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. జడ్పి హైస్కూల్ పెద్దకడుబూరు విద్యార్థులు,ఉపాధ్యాయులు మంగళవారం పాఠశాల నుండి గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. నేను బడికి పోతా,ఆడపిల్లల చదువు అవనికే వెలుగు,పెద్దలు పనికి పిల్లలు బడికి,బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలి అంటూ గ్రామంలో విద్యార్థుల నినాదాలు మారుమోగాయి. బస్టాండ్ కూడలిలో విద్యార్థులు మానవహారంగా ఏర్పడి విద్య ప్రాముఖ్యత గురించి ఉపాధ్యాయులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు ఎం సునీత,ఫిజికల్ డైరెక్టర్ స్వర్ణలత,సీనియర్ ఉపాధ్యాయులు చంద్రకళ,మల్లికార్జున, శ్రీనివాసులు,రాఘవేంద్ర,బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

## కుమార స్వామివారికి విశేష అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు, జూలై09,ప్రభాతవార్త**

శ్రీగిరిక్షేత్రంలో లోక కల్యాణం కొసం దేవస్థానం మంగళవారం మరియు కృత్తికా నక్షత్రాన్ని పురస్కరించు కోని ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి(కుమారస్వామి)వారికి విశేషపూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం,షష్టి తిధి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా(సర్కారిసేవగా) నిర్వహించబడింది.కాగా కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోక కల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ,వ్యాపార,వ్యవహారాలలో అటుపోట్లు తొలగిపోయి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి.ఈ అబిషేకానికి ముందుగా దేశం శాంతిసౌబాగ్యలతో విలసిల్లాలని,ప్రకృతివైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,జనులకు ఆయారా రోగ్యాలు,అన్ని సామాజిక వర్గాలు ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతిపూజ జరిపి అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకం,సుబ్రహ్మణ్యఅష్టోత్తరము చేసిన అనంతరం సుబ్రహ్మణ్యస్తోత్రము పారాయణలు చేసారు.అదే విధంగా స్వామివారికి అభిషేకంతో పంచామృతాలతోనూ,వివిధ పళ్ల రసాలతోచేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

## జీఓ 117తో వేల పాఠశాలలు మూసివేసిన ఘనత జగన్‌ది..!

**ఆదోని అర్బన్,జూలై 9,ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మానవత్వం లేకుండ జీఓ 117తో వేల ప్రభుత్వ పాఠశాలలు మూసివేసి లక్షలాది మంది చిన్నారులకు,వారి తల్లిదండ్రులకు మానసిక వ్యధ,ఇబ్బందులకు గురి చేశారని మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి (ఎంహెచ్‌పిఎస్) రాష్ట్ర కార్యదర్శి,ఆదోని జిల్లా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎ నూర్ అహ్మద్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎంహెచ్‌పిఎస్ అధ్యక్షులు మహమ్మద్ ఫారుఖ్ షబ్లీ ఆదేశాల మేరకు గత ప్రభుత్వ విధానాల వల్ల విద్యార్థులు పడిన కష్టాలపై వివరాలు సేకరించడం జరిగిందన్నారు. 2కి.మీలకు ఒక ప్రభుత్వ పాఠశాల ఉండాలనే రాక్షస నిబంధనతో చిన్న పిల్లలను ప్రతిరోజు కొన్ని కి.మీల దూరం నడిపించిన అభినవ తుగ్లక్ జగన్ అన్నారు. తమ పిల్లల దుస్థితిని చూసి చలించిన పేద తల్లిదండ్రులు ఈ నయా హిట్లర్‌ను ఎన్నికల్లో మట్టి కరిపించి తమ పిల్లల భవిష్యత్తును కాపాడుకున్నారన్నారు. చిన్నపిల్లలు చదివే పాఠశాలలను మూసివేసి ఆ పాఠశాలలను అమ్మివేయాలని చూశారో..లేదా కుదువ పెట్టి అప్పు తీసుకురావాలని చూశారో..జగనే చెప్పాలన్నారు. ప్రభుత్వ పాఠశాల లను మూసివేసే సాహసం దేశంలో ఏ సిఎం చేయకుండ జగన్‌ని చిత్తుచిత్తుగా ఓడించి ప్రజలు బుద్ది చెప్పారన్నారు. ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం నూతన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జీఓ 117పై పున రాలోచన చేసి చిన్నారులకు పాఠశాలలు మరింత దగ్గర అయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. పేదలు, సామాన్యుల పిల్లలకు విద్యావ్యాప్తి కోసం,జ్ఞాన సముపార్జన చేసే యువతకు,ప్రజాసంక్షేమం కోసం పాటు పడే వారికి కులమతాలకతీతంగా ఎంహెచ్‌పిఎస్ సహకారం అందిస్తుందని ఆయన తెలిపారు.

## మద్దిలేటి మృతి బాధాకరం - మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

**బనగానపల్లెరూరల్, జూలై 9, ప్రభాతవార్త:**

బనగానపల్లె పట్టణంలోని కొండపేటకు చెందిన సలికమేని మద్దిలేటి(పోలీస్)(50) మంగళవారం ఆకస్మికంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి మృతుడి ఇంటికి చేరుకుని మద్దిలేటి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మద్దిలేటి మృతి చాలా బాధాకరమని బీసీ రాజారెడ్డి పేర్కొన్నారు. బీసీ రాజారెడ్డి వెంట తెలుగు యువత మాజీ అధ్యక్షులు కె.పవన్ కుమార్ యాదవ్, విజయ్ కుమార్ యాదవ్, నుశి విష్ణువర్ధన్‌రెడ్డి, టిఎన్ఆర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీధర్, శేఖర్, ఖాసీ తదితరులు ఉన్నారు.

# అన్యాక్రాంతమవుతున్న అటవీ భూములు

- పట్టించుకోని అధికారులు
- ఏకంగా బోర్లువేసి సాగు భూములుగా మార్చిన వైనం
- అటవీ అధికారుల తీరుపై సర్వత్ర విమర్శలు

**బేతంచెర్ల, జూలై 9, ప్రభాతవార్త:** నానాటికి పెరుగుతున్న వాతావరణ కాలుష్యాన్ని అరికట్టేందుకు పచ్చదనమే ఒక్కటే మార్గమని ప్రతిఒక్కరు మొక్కలను పెంచడం ద్వారానే మానవ మనుగడ సాగుతుందని హెచ్చరిస్తూ కోట్ల రూపాయలు ప్రభుత్వాలు పచ్చదనం కోసం వెచ్చిస్తున్నాయి. ప్రభుత్వ లక్ష్యాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లి ప్రజల్లో అవగాహన కలి ్పంచడంతోపాటు ఉన్నత అటవీ భూములను రక్షిస్తూ వాటి విస్తరణను పెంపొందించాల్సి న అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరించడంతో మండలంలో వందల ఎకరాల అటవీ భూములు అన్యాక్రాంతమవుతున్నాయి. పలువురు రైతులు వారి వారి పార్టీ నాయకుల అండదండలు, ఆర్థిక బలాలతో అటవీశాఖ సిబ్బందికి, ఇతరులకు ప్రతిఫలంగా ఏదో రూపకంగా చెల్లింపులు చేసి అటవీ భూములలను వ్యవసాయ భూములుగా మారు ్చకుంటున్నారు. వాటిల్లో ఏకంగా బోర్లువేసి వ్యవసాయం చేస్తున్నా అటవీ అధికారులు మాత్రం తమ పరిధిలో ఏమి జరగలేదంటూ చెబుతు తిరుగుతున్నారు. అయితే బేతంచెర్ల మండలం సీతారామపురం దగ్గర ఉన్న అటవీ భూమి కంపార్ట్మెంటల్ 164 నందు కొందరు రైతులు ఏకంగా రెవెన్యూ భూములకు ఉన్నా సర్వే నంబర్లల్లో సబ్‌డివిజన్ల పేర్లు చెబుతూ జేసీబీలతో సాగు భూములుగా మార్చుకున్నారు. దాదాపు 150 ఎకరాల భూమిని సాగు చేసుకుని అందులో బోర్ల ్ల సైతం వేసి పంటలు పండిస్తున్నారు. అయితే అటవీ అధికారులు మాత్రం తమకేమి తెలియదంటూనే వివరణ కోరేందుకు ప్రయత్నిస్తే ఏ గ్రామంలోనైనా అటవీ భూములు అంతోఇంతో ఆక్రమణలకు గురైన విషయం మీకు తెలుసు, మాకు తెలుసు అందరికి తెలుసు అంటుడడం శోచనీయం. ఇటీవల ఓ రైతు తన సొంత పట్టా పొలాన్ని కొన్నేళ్లుగా బీడుగా ఉంచిన దాన్ని సాగు చేసుకునేందుకు వెళ్లగా ఈ వ్యవహారం బయటకు వచ్చింది. దీని పై డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి దృష్టికి కొందరు తీసుకువెళ్లగా ఎమ్మెల్యే అటవీశాఖ ఉన్నతాధికారులకు సైతం సమాచారం ఇచ్చి ఆ విషయాన్ని పరిశీలించాలని ఆదేశించినట్లు తెలిసింది. ఇందులో భాగంగా రేంజర్ స్థాయి అధికారులు గుట్టుచప్పుడు కాకుండా సంబంధిత అటవీ భూమిని పరిశీలించి తగిన హద్దులు ఏర్పాటు



చేయాలని క్షేత్రస్థాయి సిబ్బందికి సూచించినట్లు తెలుస్తుంది. అయితే అధికారులు ఎన్ని చెబుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం సాగుచేసిన అటవీ భూముల్లో పంటలు వేయడం జరుగుతుంది. ఏది ఏమైనా ఇప్పటికే పచ్చదనం లోపించడంతో ఎదురవుతున్న వర్షాభావ పరిస్థితులు, వాతావరణ కాలుష్యం నివారణకు ఏకైక మార్గమైనా అటవీ ప్రాంతాన్ని ఆ శాఖ అధికారులు బాధ్యతగా రక్షించడంతోపాటు ప్రజల్లో అటవీ భూముల జోలికి వెళితే ఇబ్బందులు తప్పవన్న అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. సామాన్యులు సైతం వంట చెరకు కోసం ఏమైనా ఎండిన కట్టెలు తెచ్చుకుంటేనే జరిమానా విధించే అధికారులు వందల ఎకరాల అటవీ భూమిని సాగు చేయడం పట్ల చూసీచూడనట్లు వ్యవహరించిన తీరును చూసి ముక్కున వేలేసుకుంటున్నారు.

## పారిశుద్ధ్య పనులు త్వరితగతిన పూర్తి చేయాలి - పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి



ఫోటోరైటప్:9బిపిఎల్10: వార్డు అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

కర్నూలుకలెక్టరేట్, జూలై 9, ప్రభాతవార్త: పాణ్యం నియోజకవర్గంలోని కల్లూరు అర్బన్ 16 వార్డుల అధికారులతో డ్రైనేజీ మరియు రోడ్ల అభివృద్ధికి సంబంధించి సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి సూచించారు. మంగళవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మున్సిపల్ అధికారులతో పాణ్యం నియోజకవర్గం కల్లూరు అర్బన్ 16 వార్డుల అధికారులతో కాలనీల అభివృద్ధి, రోడ్లు, డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లు, పారిశుద్ధ్యం తదితర అంశాల పై చర్చించి సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 16 వార్డుల కాలనీల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మంచి నీటి సరఫరా, డ్రైనేజీ సిస్టమ్‌లపై నిరంతర పర్యవేక్షణ ఉంటూ ప్రజలకు ఎటువంటి సమస్యలు రాకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భార్గవ తేజ, కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తంరెడ్డి, తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, బీసీసెల్ రాష్ట్ర కార్యదర్శి కాసాని మహేష్ గౌడ్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## జెఈఈలో మంచి ఫలితాలు సాధించిన ఎస్ఆర్ విద్యాసంస్థలను అభినందించిన మంత్రి లోకేష్



**కర్నూలు విద్య, జూలై 9, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లాలోని ఎస్ఆర్ విద్యాసంస్థల యందు చదువుకుంటున్నటువంటి విద్యార్థులు కె ప్రశాంత్‌రెడ్డి జేఈఈ మెయిన్స్ ర్యాంకు 148, వేద వచన జేఈఈ అడ్వాన్స్‌డ్డు ర్యాంకు 127 ఫలితాలలో అల్ ఇండియా లెవెల్‌లో ర్యాంకులు సాధించినటువంటి విద్యార్థులను అమరావతిలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అభినందించి వారికి ల్యాప్‌టాప్‌లు అందించడం జరిగింది. ఈసందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ విద్యాభ్యాసం పూర్తి అయిన తరువాత వారికి వారికి మన రాష్ట్రంలోనే ఉన్నతమైన ఉద్యోగాలు సృష్టిస్తామని హామీ ఇచ్చారు. మన రాష్ట్రంలో గ్రామీణ విద్యార్థులు జాతీయస్థాయిలోర్యాంకులు సాధించడం హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఎస్ఆర్ విద్యాసంస్థల యాజమానా ్యన్ని, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఇదేవిధంగా ఎస్ఆర్ విద్యాసంస్థలు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులను ప్రోత్సహించి వారికి మంచి భవిష్యత్తును అందించాలని అశాభావం వ్యక్తం చేశారు. ఎస్ఆర్ విద్యాసంస్థలను విద్యాశాఖ మంత్రి అభినందించడం పట్ల కర్నూలు ఎస్ఆర్ జోనల్ ఇంచార్జీ రఘువీర్ ఆనందం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల కొరకు మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు :- ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు



**పత్తికొండ, జూలై 9, ప్రభాతవార్త :** కలుషిత నీరు వల్ల రోగాల బారిన పడకుండ రోగులకు శుద్ధ జల తాగునీరు అందిస్తున్నట్లు పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాం బాబు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు రూ.4లక్షలతో నిర్మించిన శుద్ధ జల తాగునీటి ప్లాంట్‌ను పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రికి స్కానింగ్ నిమిత్తం వచ్చిన గర్భిణిస్త్రీలకు అన్నదాన కార్యక్రమం చేశారు. రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్యాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో తాగునీటి కొరకు రోగులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ ఆసుపత్రిని పట్టించుకునేనాథుడే లేడని ఆయన అన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ సర్పంచ్ బత్తిన లోకనాథ్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కల్పన, ఎండి జనరల్ మెడిసిన్ సివిల్ అసిస్టెంట్ సర్జరీ ఆది నాగేష్, సోమలింగడు, కెపి బ్రహ్మయ్య, గుడిసె నరసింహులు, వెంకటపతి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో జింక మృతి



మిడుతూరు, జూలై09, ప్రభాతవార్త; మండలంలోని రోళ్లపాడు చెరువు పరిసర ప్రాంతాల్లో ఓ జింక మృతి చెందింది. కుక్కల దాడిలో జింక మృతి చెందినట్లు తెలుస్తుంది.

## ఉచిత ఇసుక పాలసీ రాష్ట్ర ప్రగతికి బాట - పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి



**కర్నూలుకలెక్టరేట్, జూలై 9, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన హామీలో ఉచిత ఇసుక విధానం ముఖ్యమైందని ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత ఉచిత ఇసుక పాలసీ జీవో విడుదల చేయడం అభినందనీయమని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. మంగళవారం ఆమె స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికి ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు ఉచిత ఇసుక విధానాన్ని అందిస్తున్నారని ఈ ఉచిత ఇసుక వల్ల పేదల సొంతింటి కల నెరవేరుతుందని అలాగే భవన నిర్మాణ కార్మికులకు, భవనాలు నిర్మించే కాంట్రాక్టర్లకు నిర్మాణాలు ఊపందుకున్నాయని చెప్పారు. గత ప్రభుత్వం ఇసుక మాఫియా నడిపించి ఒక్క ఇసుకలోనే రూ.50వేల కోట్ల అవినీతికి పాల్పడిందని గృహ నిర్మాణ శాఖకు సరఫరా పేరుతో 98లక్షల టన్నుల ఇసుకను జగన్ అండ్ కో ప్రభుత్వం స్వాహా చేసిందని ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం రాష్ట్ర ప్రగతే ధ్యేయంగా రాష్ట్ర అభ్యున్నతికి కొత్త పాలసీ తీసుకువచ్చారని ఈ ఇసుక విధానం పై నిరంతరం విజిలెన్స్ పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై ఎస్‌టియు నిరంతరం కృషి

**పత్తికొండ, జూలై 9, ప్రభాతవార్త :** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై ఎస్‌టియు నిరంతరం కృషి చేస్తుందని ఎస్‌టియు జిల్లా కార్యదర్శి రామమోహన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు కుంపటి నారాయణ, మండల అధ్యక్షులు చంద్రశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి బలరాం, మండల ఆర్థిక కార్యదర్శి మారుతిలు అన్నారు. మంగళవారం మండలంలోని అన్ని పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ ఎస్‌టియు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్‌టియులో సభ్యులుగా చేరండి..సమస్యల పరిష్కారానికి చేయూతనివ్వాలని..పిలుపునిచ్చారు. ప్రతి పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయ సంఘం యొక్క 77సం॥ల ఉద్యమ చరిత్రను వివరిస్తూ శాశ్వత ప్రయోజనాలను ఎన్నో సాధిస్తున్న సంఘం ఎస్‌టియు అన్నారు. పోరాటాలు, త్యాగాలకు పుట్టినిల్లు ఎస్‌టియు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు మండల నాయకులు బీరప్ప, చెన్నకేశవరావు, ఇక్బాల్ హుస్సేన్, మండ్ల వెంకటేశ్వర్లు, రాఘవేంద్ర, కృష్ణమూర్తి, మౌనేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఉపాధి కూలీల వేతనాలు చెల్లించాలి

**ఆస్పరి, జూలై 9, ప్రభాతవార్త :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను తక్షణమే ఖాతాకు జమచేయాలని సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు ఆరువారాలు డబ్బులు పెండింగ్‌లో ఉన్నాయని తక్షణమే పెండింగ్‌లో ఉన్న డబ్బులను కూలీల ఖాతాకు జమ చేయాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా పాతపద్ధతిలో కొనసాగించి అలవెన్స్ మరియు ఉపాధి పని ప్రదేశం దగ్గర ఎండ తీవ్రతను బట్టి టెంట్లు వేయాలన్నారు. ఉపాధి పనుల దగ్గర మజ్జిగ సరఫరా చేసి మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ప్రతి కూలీకి ఒకరోజు వేతనం రూ.600లు ఇవ్వాలని, 200రోజుల పనిదినాలు కల్పించాలన్నారు. అనంతరం ఎంపిడిఓ లక్ష్మీనారాయణకి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు హనుమంతు, నాగరాజు, సీనియర్ నాయకులు హనుమంతు, వీరన్న, వీరాంజనేయులు, వీరేష్, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

# మత సామ రస్యానికి ప్రతీక మొహర్రం..

**కోసిగి, జూలై 9, ప్రభాతవార్త :** హిందు, ముస్లీంలందరూ కలిసికట్టుగా జరుపుకునే మొహర్రం పండుగ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని చెప్పవచ్చు..ఇది పేరుకు ముస్లీంల పండుగైనా హిందువులు కూడా సంక్రాంతి, ఉగాది, దీపావళి, దసరాలతో సమానంగా ప్రాధాన్యతనిస్తూజరుపు కుంటున్నారు..కుల, మతాలకు అతీతంగా వెండి, ఇత్తడి పంచలోహంతో ఎవరి శక్తి కొలది వారు పీర్ల దేవుళ్లకు మొక్కుబడుల రూపంలో పీర్లను తయారు చేయించి ప్రార్థనలు చేయడం విశేషంగా చెప్పుకోవచ్చు.. తాము చేయించిన పీర్ల కు ప్రతిసంవత్సరం మొహర్రం సందర్భంగా భక్తులు పూలు, దుస్తులు అందజేయడం ఆనవాయితీగా వస్తోంది.. ప్రతి సంవత్సరంమొహర్రం నెలలో నెలవంక కనిపించిన మూడోవ రోజు అంత వరకు పెట్టెలో భద్రపరిచిన పీర్ల ను నిర ్వాహకులు దించి చదివింపులు చేసి ప్రత్యేక ప్రార్థనలతో పీర్ల చావిడిలో నిలుపుతారు.. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వేళల్లో పీర్ల నుఊరేగిస్తారు.. ఈ పర్వ దినాలలో చివరి మూడు రోజులు ముఖ్యమైనది.. పీర్ల ముందు అగ్ని గుండాలు ఏర్పాటు చేసి పీర్ల నుమోస్తూ అందులో నడుస్తారు.. మొహర్రం రోజు ఉదయం పీర్లు సలాములందుకుంటాయి.. అనంతరం సాయంత్రం అమరుడైనపీర్లను తిరిగి ఊరేగించి రకరకాల వేష దారణాలతో, కర్రసాములతో ఒకరిపైఒకరు గంధం రంగులు చల్లుకుంటూ పండుగను వైభవోపేతంగా నిర్వహిస్తారు..

**పానకం కడవలతో నైవేద్యం:-**పెద్ద గుండం, చిన్న గుండం కాలుతున్న రెండు రోజులు తమ గృహాల నుండి డప్పులు, మేళతాళాలతో భక్తులు పానకం కడవలనుపంచదార బెల్లంను పీర్ల వద్దకు తెచ్చి చదివింపులు ఇచ్చి నైవేద్యంను అందరికి పంపిణీ చేస్తారు. ఈ పండుగను హిందు, ముస్లీంలుఐక్యంగా కలిసికట్టుగా వైభవంగా నిర్వహించుకోవడం విశేషం..

**మొహర్రం విశిష్టత:-**ముస్లీంల క్యాలెండర్ హిజ్రీ ప్రకారం 12 నెలల్లో



మొహర్రం మొదటి నెల ఈ నెలలో నెలవంక కనిపించిన మూడోవ రోజు నుంచిమొహర్రం ఉత్సవాలు ప్రారంభమవుతాయి.. ఇస్లాం మత ధర్మం కోసం దేవుని మార్గంలో ప్రాణాలర్పించిన త్యాగమూర్తిగా హజరత్‌ఇమామ్ హుసేన్ నిలిచారు.. మహమ్మద్ ప్రవక్త ముని మనవడైన ఈ హజరత్ ఇమామ్ హుసేన్‌ను స్మరించుకుంటూ ఈ ఉత్సవాలనుజరుపుకోవడం ఆనవాయితీ.. మొహర్రం పండుగకు పీర్ల పండుగ అని కూడా పిలువడం పరిపాటి.. కాగా ఆదివారం నుండే అన్నిచోట్ల ఏర్పాట్లు చేసుకున్నారు..ఇందు కోసం గ్రామాల్లో గ్రామపెద్దలు మతాలకు అతీతంగా అందరు కలసి పోలీసుల అనుమతులను కోరేందుకు పోలీసు స్టేషన్‌లకు వెళ్తున్నారు..

## జీఓనంబర్ 117ను రద్దు చేయాలి

**ఆస్పరి, జూలై 9, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాలలు, ప్రాథమిక విద్యను విచ్ఛిన్నం చేస్తున్న జీఓనంబర్ 117ను రద్దు చేయాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు దేవపాల్, నరసింహులు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండల పరిధిలోని వివిధ పాఠశాలలను సందర్శించి సమస్యలను తెలుసుకుంటూ యుటిఎఫ్ సభ్యత్వాన్ని అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగంలో సంస్కరణలు పేరుతో గత ప్రభుత్వం అమలు చేసిన జీఓ 117తో విద్యారంగంలో అనేక ఇబ్బందులు ఉన్నాయన్నారు. పాఠశాలలను విలీనం చేయడం వల్ల ప్రాథమిక పాఠశాల వ్యవస్థ బలహీనపడిందన్నారు. ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాల్సి వస్తుందన్న కారణంతో ఎస్‌జిటి పోస్టులను రద్దు చేసి రాష్ట్రంలో 14వేల ప్రాథమిక పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా ఉన్నాయని తెలిపారు. పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంను మాత్రమే అమలు చేయడం వల్ల చాలా మంది విద్యార్థులు పాఠశాలలను విడిచిపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం విద్యారంగంపై దృష్టిసారించి సమగ్ర చర్చజరిపి విద్యారంగాన్ని పరిరక్షించుకోవాలన్నారు. ఆస్పరి మండలంలో ఏకోపాధ్యాయ పాఠశాలలకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపి మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రంగన్న, బాబు, నాయకులు మోదిన్ భాష, పవన్‌కుమార్, ఉపాధ్యాయులు వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం కోర్సును కొనసాగించాలి

**నందికొట్కూరు, జూలై 9, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం జనరల్ కోర్సును కొనసాగించాలని పిడిఎస్‌యు జిల్లా సహాయ కార్యదర్శి యు.నవీన్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు ప్రభుత్వ కళాశాలలో బీకాం కోర్సును తొలగించి ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో కొనసాగించడం దారుణమని, దీనిపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి స్పందించి ప్రభుత్వ కళాశాలలో కోర్సును కొనసాగించాలన్నారు. ఏపి వ్యాప్తంగా ఇంటర్మీడియెట్ పూర్తి చేసుకున్న విద్యార్థులు డిగ్రీ చేరేందుకు నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని నోటిఫికేషన్లలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం జనరల్ కోర్సును ఎత్తివేస్తున్నట్లు తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహ్మరించుకోవాలని ఆయన కోరారు. ఈ నెల 10వ తేదీ నుంచి కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతున్న సంధర్భంగా తక్షణమే ప్రభుత్వం స్పందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కిరణ్, మధు, హరి, వంశీకృష్ణ, పవన్‌కళ్యాణ్, తేజ తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం

**మాధవరం(మంత్రాలయం), జూలై 9, ప్రభాతవార్త:**మండల పరిధిలోని మాధవరం అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సై ్జజ్ సిఐభార్గవరెడ్డి మంగళవారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు దేవనకొండ మండలం గు ండ్లకొండ గ్రామానికి చెందిన మల్లేష్ అనేవ్యక్తి కర్ణాటక నుండి కర్ణాటక మద్యం తరలిస్తున్నాడన్న రాబడిన సమాచారం మేరకు తమ సిబ్బందితో కలిసి దాడిచేసి పట్టుకున్నామన్నారు. ఈ వ్యక్తివద్దనుండి సుమారు రూ.55,000.విలువచేసే 5 బాకు ్సల మద్యాన్ని స్వాధీనం చేసుకునా ్నమన్నారు. 480 ఒరిజినల్ ఛాయిస్ టెట్రా పాకెట్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ వ్యక్తి పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. మద్యం తరలిస్తున్న స్కూటర్‌ను సీజ్ చేసినట్లు వెల్లడించారు. వీరివెంట ఎస్ఐ సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్ లింగప్రసాద్, గోపాల్, రబ్బాని సిబ్బంది భరత్, నరసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

## త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

**పగిడ్యాల, జూలై 9, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన త్రైత సిద్ధాంతం -ప్రభోదసేవాసమితి హిందూ జ్ఞాన వేదిక చింతలపల్లి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం త్రైత సిద్ధాంతభగవద్గీత ప్రచారం నిర్వహించారు. త్రైత సిద్ధాంతం - ప్రబోధ సేవాసమితి హిందూజ్ఞాన వేదిక - చింతలపల్లి కమిటీ అధ్యక్షుడు కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ త్రిమత ఏకైక గురువు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు గ్రహీత శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంథాలను ప్రచారానికి శ్రీకారం చుట్టామన్నారు. జీవాత్మ ఆత్మ పరమాత్మ అనుమూడు ఆత్మల వివరం తెలుసుకొనుట వలన మధ్యాత్మ ఆరాధనతో ఒద్మముల స్థాపన జరుగుతుందన్నారు. అదేత్రైత సిద్ధాంతం ముఖ్య ఉద్దేశ్యంఅన్నారు. ఈ కార్యమంలో త్రైత సిద్ధాంతం -ప్రభోధసేవాసమితి హిందూ జ్ఞానవేదిక - చింతల పల్లి కమిటీ సభ్యులు కుమారాచారి, సంజీవ, పార్థసారథి, పుల్లారెడ్డి, నాగమద్దిలేటి, చక్రపాణికృష్ణవేణి, రాణెమ్మ, వరలక్ష్మి, నాగలక్ష్మమ్మ, పార్వతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## నందీశ్వర స్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, జూలై09, ప్రభాతవార్త :** లోక కల్యాణం కొసం దేవస్థానం మంగళవారంనాడు ఆలయ ప్రాంగణంలోని నందీశ్వరస్వామికి(శనగల బసవన్న స్వామివారికి)విశేషార్చనలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది.ప్రదోశకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరిగింది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌబాగ్యాలతో విలసిల్లాలని ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని అన్ని సామాజికవర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండింతులు సంకల్పాన్ని చెప్పడం జరిగింది.అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజను జరిపించబడింది.ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ మరియు మల్లికగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహించారు.తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించడం జరిగింది.తరువాత నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరిగింది.చివరగా స్వామికి నివేదన సమర్పించబడింది.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

:- డాక్టర్ న్యూటన్

**హొళగుంద, జూలై 9, ప్రభాతవార్త :** సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ న్యూటన్ అన్నారు. డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్య సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పిహెచ్ఎన్ విశ్రాంతమ్మ, ఎంపిహెచ్ఈఓ రవీంద్రనాథ్, సూపర్‌వైజర్స్, ఫీల్డ్ స్టాఫ్, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ న్యూటన్ మాట్లాడుతూ వర్షాకాలం కారణంగా నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో దోమలు ఎక్కువగా గుడ్లు పెడుతుందన్నారు. కావున దోమలు ఎక్కువగా పెరగడం ద్వారా దోమలు కుట్టడం ద్వారా డెంగ్యూ వ్యాధి వ్యాపిస్తుందన్నారు. ఈ వ్యాధి ఎక్కువగా చిన్నపిల్లలు, స్త్రీలు, పెద్దవారు గురయ్యే అవకాశం ఉందన్నారు. కావున నీరు లేకుండా చూసుకోవాలని, వేపాకు పొగ వేసుకోవాలని, దోమతెరలు వాడాలని ప్రజలకు సూచించారు.

## పెండింగ్ బకాయిలను వెంటనే జమ చేయాలి

**పత్తికొండ, జూలై 9, ప్రభాతవార్త :** మండలంలో ఉపాధి హామీ కూలీలకు 6వారాలుగా పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే వారి ఖాతాలో జమచేయాలని ఏపి వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి ఎం నబీరసూల్ డిమాండ్ చేశారు. మంగళవారం ఏపి వ్యవసాయ కార్మిక సంఘం, బికెఎంయు ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఓకి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి హామీ పనులు చేపట్టాలని, రోజుకు రూ.600లు వేతనం, 200రోజులు పనిదినాలు కల్పించాలన్నారు. మేటీలకు గౌరవ వేతనం రూ.5వేలు ఇవ్వాలని, చిన్నకారు రైతులకు పండ్లతోటలు పెంచుకోవడానికి 5ఎకరాల పరిమితిని ఎత్తివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు వై వెంకటరామిరెడ్డి, కార్యదర్శి వి నాగరాజు, సీనియర్ నాయకులు ఆర్ గురుదాస్, ఎం కారన్న, ఉరుకుంద, నెట్టికంటయ్య, మాదన్న, రాజప్ప, పెద్దయ్య, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులోకి చంద్రన్న భీమా

**పెద్దకడుబూరు, జూలై 9, ప్రభాతవార్త :** టిడిపి ప్రభుత్వం చంద్రన్న భీమా వెబ్‌సైట్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిందని మార్చి నుండి జూన్ నెల వరకు ఏదైనా ప్రమాదాలు జరిగి చనిపోయిన వాళ్లకు సంబంధించిన కుటుంబ సభ్యులు సచివాలయాలకెళ్లి దరఖాస్తు చేసుకోవాలని టిడిపి మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న కోరారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ చంద్రన్నభీమా పేదప్రజలకు వరంలాంటిదన్నారు. చనిపోయిన వాళ్లకు సంబంధించిన డెత్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు, నామిని బ్యాంక్ అకౌంట్ తీసుకెళ్లి అప్‌లోడ్ చేయించాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఎస్‌సి కులధృవీకరణ పత్రాలు ఇవ్వాలి

**ఆలూరు, జూలై 9, ప్రభాతవార్త :** మాదాసి-మాదారి కురువలకు ఎస్‌సి కులధృవీకరణ పత్రాలు ఇవ్వాలని మాదాసి-మాదారి కురువ సంఘం రాష్ట్ర నాయకులు సుంకన్న అన్నారు. ఈమేరకు వారు కలెక్టర్ రంజిత్ భాషాను కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులధృవీకరణ పత్రంలో రెవెన్యూ అధికారులు కొన్నేళ్లుగా కురువ అని పిలువబడే మాదాసి-మాదారి కురువలకు కురుబ/కురుమ అని బిసిగా కులపత్రం అందచేస్తున్నారన్నారు. ప్రభుత్వం సుమోటోగా చేపట్టిన కులధృవీకరణ పత్రంలో కుల మార్పిడి చేస్తుండడంతో మేము బహిష్కరిస్తున్నామని తెలిపారు. కావున మాదాసి-మాదారి కురువగా కులధృవీకరణ పత్రాలు ఇవ్వాలని కోరారు. అనంతరం కలెక్టర్ రంజిత్ భాషా స్పందిస్తూ విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాదాసి-మాదారి కురువ నాయకులు సుంకన్న, ఎం సురేష్, నాగరాజు పాల్గొన్నారు.

## పండ్లతోటల పెంపకం ద్వారా అధిక లాభాలు

**దేవనకొండ, జూలై 9, ప్రభాతవార్త :** పండ్లతోటల పెంపకం ద్వారా అధిక లాభాలు అర్జించవచ్చని ప్రోగ్రామ్ మేనేజర్ బి నారాయణ అన్నారు. మంగళవారం ఆకె రవికృష్ణ ఐపిఎస్ దత్తత గ్రామమైన కప్పట్రాళ్ల గ్రామంలో తానా స్త్రీశక్తి భవనంలో సెర్ప్‌టీస్ ఆధ్వర్యంలో రైతులకు పండ్ల తోటల పెంపకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం మేనేజర్ బి నారాయణ మాట్లాడుతూ ఐదంతస్తుల పండ్లతోటల పెంపకం వైపు రైతులు అడుగులు వేయాలని తెలిపారు. పండ్లతోటల పెంపకం ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చునని తెలిపారు. రాబోయే రోజుల్లో కప్పట్రాళ్ల గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని హార్టికల్చర్ హబ్‌గా చేయడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. ఈ ప్రాంతం పండ్లతోటల పెంపకానికి చాలా అనువైన ప్రాంతమని ఇందులో భాగంగా కప్పట్రాళ్ల, బండగట్టు, నెల్లిబండ, కరివేముల, ఈదుల దేవరకొండ గ్రామాలలోని రైతులను పండ్లతోటల పెంపకం వైపు తీసుకెళ్తున్నామని తెలియజేశారు. రిసోర్స్ పర్సన్ చింతమాను రవికుమార్, ఫీల్డ్ కోఆర్డినేటర్ సుధాకర్, రైతులు పాల్గొన్నారు.

## వేలంపాటలు వాయిదా

**హొళగుంద, జూలై 9, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలో వారపు సంత మార్కెట్, బస్టాండ్, సుజల స్రవంతి, కమేళాలకు సర్పంచ్ చలవాది రంగమ్మ, ఈఓపిఆర్‌డి చంద్రమౌనేశ్వర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్‌లు మంగళవారం వేలంపాటలు నిర్వహించారు. ఈ వేలంపాటలో పాటదారులు పాల్గొని వేలంపాటలు పాడారు. అయితే మార్కెట్ రేటు కంటే తక్కువగా వేలంపాటలు పాడడంతో అధికారులు వేలంపాటలు నేటికి వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. ఉజ్జయింపు ధర కంటే తక్కువ పాడితే వేలంపాట వాయిదా వేస్తారని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తనయుడు పంపాపతి, ఏఎస్ఐ శ్రీనివాసులు, వార్డు మెంబర్ మల్లయ్య, హమీద్, శంకరప్ప, తిక్కస్వామి తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకై స్ప్రే చేయించిన వైద్య సిబ్బంది

**తుగ్గలి, జూలై 9, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాంపల్లి గ్రామంలో తుగ్గలి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో వైద్యశిబిరాన్ని నిర్వహించారు. అలాగే గ్రామంలో డయేరియా కేసులు నమోదు కాకుండ జిల్లా సర్వలెన్స్ టీం ఆఫీసర్ డాక్టర్ నాగప్రసాద్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి మనోహర్, హెల్త్ కార్యదర్శి రోజాల ఆధ్వర్యంలో వాటర్ ట్యాంకులను శుభ్రం చేసి వీధిలో బ్లీచింగ్ పౌడర్ చల్లారు. అనంతరం డాక్టర్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్ నాగప్రసాద్‌లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఎవరికి డయేరియా కేసులు నమోదు కాకుండ గ్రామాలలో పర్యటిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రజలు కూడా డయేరియాకు గురికాకుండ ఉండేందుకు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అలాగే పొలాలకు వెళ్లినప్పుడు వాగులు, వంకల్లో నీటిని తాగకుండ ఇంటి నుండి నీళ్లు తీసుకెళ్లి తాగాలని తెలిపారు. అలాగే రాతన ఆశ్రమ పాఠశాల గర్ల్స్, బాయ్స్ హాస్టల్ నందు జిల్లా అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ చంద్రశేఖర్, మలేరియా సబ్‌యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు, హెల్త్ అధికారి శ్రీదేవిల ఆధ్వర్యంలో దోమల నివారణలో భాగంగా దోమల మందు అల్ఫాసైఫ త్రిమిన్ మందు పిచికారి చేశారు. జిల్లా నుండి వచ్చిన వైద్య టీం వేణుగోపాల్, చలపతి, మోక్షేశ్వరుడు, సిహెచ్ఓ అన్నపూర్ణ, పిహెచ్ఎన్ సరస్వతి, హెల్త్ సూపర్‌వైజర్ వెంకటరమణయ్య, నాగమ్మ, పాల్గొన్నారు.




ATMAKUR MUNICIPALITY –NANDYAL DIST

Tender Notice No: 11-Anna Canteen/Engg/Atkr/2024

| | |
|---|---|
| Name of the Scheme | Restoration of ANNA CANTEEN |
| No.of Works | 01 No of Work |
| Total Value of Works | Rs.5,59,922-00 |
| Tender Schedule Starting Date | 10-07-2024, at 11.00 AM |
| Deposits Payment Last Date | 18-07-2024, at 03.00 PM |
| Opening Tender Date | 18-07-2024, at 05.00 PM |
| Name and address of the Concerned Commissioner | Commissioner, Atmakur Municipality Ph. 08517-295528, Cell: 9908045558 |

Further Details can be seen @ apeprocurement market place at www.tender.apeprocurement.ap.gov.in

# బస్టాండ్‌ను రాష్ట్రంలోనే బెస్ట్ బస్టాండ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి : మంత్రి టీజీ భరత్




**కర్నూలు హాస్పిటల్, జూలై 9, ప్రభాతవార్త:** ఐదేళ్లక్రితం వెళ్లిపోయిన పరిశ్రమలన్ని తమ ప్రభుత్వంవచ్చిన తరువాత తిరిగి రాష్ట్రానికి వస్తున్నాయని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూలులో ఆర్టీసి బస్టాండ్‌లో 6 నూతన బస్సులను ఎంపీ నాగరాజుతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అంటేనే అందరికి నమ్మకం అన్నారు. ఐదేళ్ళ క్రితం గన్నవరం నుండి వెళ్లిపోయిన అశోక్ లేలాండ్ యూనిట్ మళ్లి తమ యూనిట్‌ను ప్రారంభించేందుకు ముందుకువచ్చిందన్నారు. దీనితో పాటు ఇంకాఎన్నో పరిశ్రమలు రాష్ట్రానికి రానున్నట్లు చెప్పారు. ఇక కర్నూలు ఆర్టీసి బస్టాండ్‌నురాష్ట్రంలోనే బెస్ట్ బస్టాండ్‌గా తీర్చి దిద్దేందుకు కృషిచేస్తామన్నారు. ప్రజలకు అన్ని సౌకర్యాలుఅందుబాటులో ఉండేలా బస్టాండ్‌ను అభివృద్ధి చేయడంతో పాటు ఆర్టీసికి ఆదాయం వచ్చేలా ముందుకు వెళ్తామన్నారు. త్వరలోనే కర్నూలు ఆర్టీసి బస్టాండ్‌లో వున్నసమస్యలపై సమీక్ష నిర్వహిస్తానని మంత్రి తెలిపారు. ఇప్పుడుప్రారంభించిన 6 బస్సులే కాకుండా ప్రయాణికులకు అవసరమైతే మరిన్ని బస్సులు ఏర్పాటుచేసేందుకు సిద్ధమన్నారు. త్వరలోనే విజయవాడ నుండి కర్నూలుకు విమాన సర్వీసులు ప్రారంభిస్తామన్నారు. ఈమేరకు ఢిల్లీలో కేంద్రమంత్రిని కలిసి చర్చించినట్లు పేర్కొన్నారు. ఎంపీ నాగరాజు మాట్లాడుతూ సిఎం చంద్రబాబు హామిల మేరకు అన్ని అమలు చేసేదిశలో ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. ఈకార్య క్రమంలో ఆర్టీసి ఆర్ఎం శ్రీనివాసులు, డిఎంలు సుధారాణి, సద్దాం వుశేన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు నష్టపోకుండా అన్ని జాత్రలు తీసుకోండి

## నకిలీ విత్తనాలను అరికట్టి నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించండి

**నంద్యాల, జూలై9, ప్రభాతవార్తప్రతినిధి :** ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపద్యములో రైతులకు ఇబ్బంది లేకుండా రైతు సేవా కేంద్రాల ద్వారా నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించి నకిలీలను అరికట్టేందుకు ప్రత్యేకమై శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి వ్యవసాయ అదికారులకు అదేశాలు జారీ చేశారు. మంగళవారము కలెక్టరు చాంబర్లఓ వ్యవసాయ వ్యవసాయఅనుబంద రంగాల ప్రగతిపై సంబందిత అదికారులతో సుదీర్గ సమీక్ష నిర్వహించారు. ఈసందర్బముగా అమె మాట్లాడుతూ జిల్లాలో నకిలీ విత్తనాల బెదడ అదికముగా ఉన్నట్లు అరోపనులు వస్తున్న నేపద్యచములో అరికటేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడముతో పాటు రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని కోరారు. అలాగే సబ్సిడీలపై సకాలంలో పంపినీ చేయాలని అదేశించారు. వాటితో పాటు రసాయనిక ఎరువులు, క్రిమిసంహారికి మందులకు కూడా కొరతలేకుండా రైతులకు అవసరమైన ఎరువులను సకాలంలోపంపిణీ చేయాలన్నారు. జిల్లాలో దాదాపు 3లక్షల మంది రైతులు ఉన్నారని అందులో 30శాతము మంది కౌలు రైతులు ఉన్నట్లు చెబుతునా న్నరని వీరందరికి పంట రుణాలు ఇప్పించడముతో ప్రత్యేక చొరవ చూపాలని వ్యవసాయ అదికారులకు అదేశాలు జారీ చేశారు. ఇన్పుట సబ్సిడీ పియం కిసాన్ కింద పెండింగులో ఉన్న బకాయిలను చెల్లింపుకు ఉన్న సాంకేతిక అడ్డంకులు తొలగించే చర్యలు తీసుకోవాలని అమె అదేశించారు. జూలై మాసంలో అత్యల్ప వర్షపాతము నమోదు అయిందనిఅగస్టు చివరి వరకు సాగు చేసుకునే అవకాశము ఉందని ఈలోగా రైతులకు అవసరమైన వ్యవసాయ ఉత్పత్తులపై అవగాహణ కల్పించి విత్తనాలు ఎరువులు సరఫరా చేయాలన్నారు. నకిలీ సీడ్ ఉత్పత్తులు సరఫరాపై విస్తృత దాడులు నిర్వహించి సంబందిత విక్రయదారులపై తక్షణ చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అదికారును కలెక్టరు అదేశించారు. జిల్లాలో ఉద్యాన పంటల కింద 40వేల హెక్టార్లల్లో సాగుతున్న పండ్ల తోటల పెంపకాన్ని మరింత విస్తరింప చేసేందుకు అవకాశము ఉందని ఈ మేరకు రైతులనుప్రోత్సాహించే చర్యలు తీసుకోవాలని జిల్లా ఉద్యావన శాఖ అదికారిన అదేశించారు. జిల్లాలోని భూములో విన్నూతన పంటల ఉత్పత్తులకు అపార అవకాశాలు ఉన్నాయని 90 వేల హెక్టార్లవిస్థీర్ణమంలో పండ్ల తోటల ఉత్పత్తుకి అవకాశము ఉందని ఉద్యాన పంటల వైపు రైతులను ప్రోత్సహించాలన్నారు. అయిల్ ఫామ్ సాగుతో పాటు ఇతర ఉద్యాన పంట ఉత్పత్తుల దిగుబడిలకు కూడా ఫైమార్కెటింగ్ సౌకర్యము కల్పించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని అదికమించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే జిల్లాలో పశుసంపద ప్రోత్సహించి పాడి పరిశ్రమాబివృద్ధికి చర్యలు తీసుకోడముతో పాటు క్రమం తప్పకుండా వ్యాక్సినేషన్



కార్యక్రమం చేపట్టాలన్నారు. 400ఎకరాల్లో సాగుతున్న పట్టు పరిశ్రమ అబివృద్ధికి కూడా చర్యలు తీసుకోవాలని డిడి సరికల్చర్‌ను అదేశించారు. కృష్ణా, కుందూ ప్రాంతాలలోని రిజర్వాయరు చేపల ఉత్పత్తికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాఓ చేపల ఉత్పత్తికి అవకాశము ఉన్నప్పటికి వినియోగం తక్కువగా ఉందని సీడ్ ప్రొడక్షన్ సొసైటీలను పటిష్టంగా చేసి మత్స్యసంపద పెంపుదలకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని సాగు ప్రాజెక్టులు124 మైనరు ఇరిగేషన్ ట్యాంకుల ద్వారా నీటి లభ్యతను బట్టి సాగు నీరు అందించే విషయమపై రైతులకు అవగామణ కల్పిస్తూ అందుకు అనుగుణంగా పంటలు వేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశములో జిల్లా వ్యవసాయ అదికారి కృష్ణమూర్తి, ఉద్యాన శాఖ అదికారి నాగరాజు, ఎపిఎంఐపి పిడి సత్యనారాయణ ఇరిగేషన్ యస్ఈ వెంకటరమణ, మత్స శాఖ అదికారి రాఘవరెడ్డి, భూగర్బ జలశాఖ ఏడి రఘురాం, తదితరులు పాల్గొనా న్నరు,

# కర్నూలు ప్రభుత్వాసుపత్రిని ఎయిమ్స్ తరహాలో అభివృద్ధి చేస్తాం



**కర్నూలు హాస్పిటల్, జూలై 9, ప్రభాతవార్త:** కర్నూలు ప్రభుత్వాసుపత్రిని ఎయిమ్స్ తరహాలో అభివృద్ధి చేస్తామని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. ప్రభుత్వాసుపత్రిని అకస్మిక తనిఖీ చేసిన ఎంపీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ప్రభాకర్‌రెడ్డితో కలిసి పలువార్డులను సందర్శించి అసుపత్రిలో అందిస్తున్న సౌకర్యాలను, చికిత్సల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సూపరింటెండెంట్ అసుపత్రికి సంబంధించిన పలు అంశాలపై ఆయన చర్చించారు. ఈసందర్భంగా ఎంపీ మట్లాడుతూ డెవలప్‌మెంట్ కమిటీని ఏర్పాటుచేసి అసుపత్రిని అన్నివిధాల అభివృద్ధిచేస్తామన్నారు. గత ప్రభుత వ్ంలో సరైన వైద్యసదుపాయాలు అందక రోగులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారన్నారు. ఇప్పుడు అలాంటి పరిస్థితులు తలెత్తకుండా ఆసుపత్రికి వచ్చే రోగులకు కార్పొరేట్‌స్థాయిలో ఆసుపత్రిలో వైద్యసేవలు అందించేలా కృషిచేస్తానన్నారు. అంతకుముందు ఎంపీకి పుష్పగుచ్చంతో స్వాగతించడం జరిగింది. హాస్పిటల్‌లో ఎంఎన్ఓ, ఎఫ్ఎన్ఓస్‌లు, పారా మెడికల్ సిబ్బంది ఉద్యోగుల సంఖ్య చాల తక్కువగా ఉందని విన్నవించారు. ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిఎస్ ఆర్ఎంఓ డా.వెంకటేశ్వర్‌రావు, డిప్యూటి సిఎస్ఆర్ఎంఓ డా.హేమనలిని, ఏఆర్ఎంఓ డా.వెంకటరమణ, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్స్ డా.శివబాల నగాంజన్, ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలు నాయక్, రాష్ట్ర కార్యదర్శి అబ్రహం, శాఖ సెక్రెటరీ ఖాజాముద్దీన్, శాఖ ట్రెజరర్ సురేష్, యూనియన్ నాయకులు హరిచంద్రనాయుడు, శేషిరెడ్డి, సుందరరాజు, లోకేష్, ఉరుకుందయ్య, మల్లిఖార్జున, రమేష్, పరశురాముడు, రంజిత్, రాజు, చెన్నయ్య, దాస్, మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

# విధులలో నిబద్దత పాటించి నాణ్యతతో పనులు చేయండి -జిల్లా కలెక్టరు



**నంద్యాల , జూలై 9, ప్రభాతవార్త ప్రతినిధి:** కలెక్టరు కార్యాలయంలోని అన్ని సెక్షన్లు ఉద్యోగులు సిబ్బందిక్రమశిక్షణతో నిబద్ధతో, నాణ్యతతో పనులు చేయాలని జిల్లా కలెక్టరు జి రాజకుమారి సిబ్బందిని అదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్ హాల్‌లో అన్నిసెక్షన్ల సూపరింటెండెంట్‌లు ఉదో గ్యులతో సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టరు టి రాహుల్‌కుమార్‌రెడ్డి, డిఆర్వో ఏ పద్మజ తదితరులు ఈసమీక్షలో పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రెవిన్యూశాఖలో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులునిర్వహిసుత సామాన్యప్రజలకు సేవలు అందించాల్సి ఉంటుందన్నారు. ఏవరేవరి ఏఏ విభాగాల్లో పనిచేస్తారో వివరాలు అడిగి తెలుసుకుంటూ సంబంధిత అంశాలలలో దిశా నిర్దేశం చేశారు. ప్రధానంగా భూసేకరణ విభాగం, లీగల్‌సెల్, రెవిన్యూఅంశాలకు సంబంధించి డ్రాఫ్టింగ్ నిర్వహిస్తు ప్రణాళిక బద్ధంగా విధులు నిర్వహించాలన్నారు. అనంతరం ఉద్యోగ సమస్యలనుఅడిగి తెలుసుకుంటూ పార్కింగ్ షెడ్డు, టాయిలెట్లు, ఆర్వో ప్లాంట్‌లు, డైనింగ్ హాల్, పబ్లిక్ టాయిలెట్‌లు, ప్రధాన రహదారి నుండి రోడ్డు సౌకర్య ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని కలెక్టరు తెలిపారు.

# అత్యంత వైభవంగా మొహర్రం వేడుకలు ప్రారంభం



**చాగలమర్రి, జూలై 9, ప్రభాతవార్త:** మొహర్రం వేడుకల్లో బనగానపల్లె పట్టణం తరువాత చాగలమర్రి రెండవ బనగానపల్లెగా పేరుగాంచి ఎంతో వైభవంగా వేడుకలు నిర్వహి స్తుంటారు. స్థానిక చాగలమర్రి పట్టణంలోని చిన్నమకానం కాలనీలో లాలుస్వామి వేడుకలు అత్యంత వైభవంగా మంగళవారం ప్రారంభమయ్యాయి. ఆదివారం నెలవంక కనపడడంతో పండుగ వేడుకలు ప్రారంభమయ్యాయి. సోమవారం రాత్రి 3గంటలకు లాలుస్వామి కమిటీ సభ్యులు లాలుస్వామితో సహా పెట్టెల్లో ఉంచిన వివిధ పీర్లను అత్యంత వైభవంగా ఊరేగింపుగా చావిడి వద్దకు తీసుకునివచ్చి పీర్లను కొలువుదీర్చారు. మంగళవారంతో ప్రారంభమైన మొహర్రం వేడుకలు తొమ్మిది రోజులు పట్టణంలో పలు చోట్ల ఉన్న పీర్లను ఊరేగిస్తూ వేడుకలు నిర్వహిస్తారు. ఈనెల 16వ తేది రాత్రి పెద్ద సరిగేసు మొదలై 17వ తేది పగలు సరిగేసుతో ఉత్సవాలు ముగుస్తాయి. మొహర్రం వేడుకల సందర్భంగా చివరి రెండు రోజులు అక్కడికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ వేడుకలకు మండలం నుంచే కాకుండా పలు జిల్లాల నుంచి హిందు, ముస్లిం అనే తేడా లేకుండా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని లాలుస్వామికి మొక్కులు తీర్చుకుంటారు.

**లాలుస్వామికి ప్రతే ్యక ఫాతేహాలు :** మొహర్రం వేడుకలు ప్రారంభం కావడంతో మంగళవారం కొలువుదీరిన లాలుస్వామికి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ 4వ ఎంపిటిసి, క్లస్టర్ ఇన్‌చార్జ్ జెట్టి నాగరాజు లాలుస్వామికి ప్రత్యేక ఫాతేహాలు సమర్పించారు. ఈ ఫాతేహాల్లో టైలర్ ఖాదర్, లాలుస్వామి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ సమస్యలు పరిష్కరించాలి



**కర్నూలు విద్య, జూలై 9, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో నూతనంగా జిల్లాకు వచ్చిన కలెక్టరు రాజకుమారిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటరామరాజు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో బ్రాహ్మణ సమస్యలు పరిష్కరించాలని కోరారు. అందుకు జిల్లా కలెక్టరు సానుకూలంగా స్పందించారని రామరాజు తెలిపారు. ఈకార్యక్రమంలో ర్హా కార్యదరి ్శ సుధీర్, రాష్ట్ర నాయకులు సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో గుర్తుతెలియని మృతదేహం లభ్యం..



**తుగ్గలి, జూలై 9, ప్రభాతవార్త :** తుగ్గలి పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాతన చెరువులో ఒక గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. చెరువులో మృతదేహం తేలియాడుతుండడంతో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే తుగ్గలి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి వెలికి తీశారు. మృతుడి ఒంటిపై బ్లూకలర్ షర్టు, బ్రౌన్ కలర్ జీన్స్ ప్యాంటు ధరించి వున్నాడు. మృతుడి వయసు 40-45ఏళ్ల మధ్య ఉంటుందని, ముఖముపై ఎడమవైపున దెబ్బ తగిలిన గాయం గుర్తు ఉందని పోలీసులు పేర్కొంటున్నారు. కేఉ నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడి ఆనవాలు ఎవరికైనా తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# చంద్రబాబుతోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యం




**పాములపాడు, జూలై 9, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ ్యమని నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య, మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, నంద్యాల పార్లమెంటు టిడిపి ఇంచార్జి మాండ్ర శివానందరెడ్డిలు అన్నారు. మంగళవారం మండలంలోని మద్దూరు గ్రామంలో టిడిపి విజయోత ్సవ ర్యాలీ నిర్వహించారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ సూపర్ సిక్స్ మేనిఫెస్టో పథకాలను చూసి ప్రజలందరు ఎన్డియే కూటమికి ఓట్లు వేసి గెలిపించారని పేర్కొన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామి మేరకు, డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశారని చెప్పారు. అలాగే సామాజిక భద్రత పెన్షన్లను రూ.4 వేలకు పెంచి చంద్రబాబు ఇచ్చిన మాట నిలుపుకున్నారన్నారు. అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేయడమే టిడిపి ధ్యేయమని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే జయసూర్య, మాజీ మంత్రి ఏరాసు, నంద్యాల పార్లమెంటు టిడిపి ఇంచార్జీ శివానందరెడ్డిలను నాయకులు, కార్యకర్తలు సత్కరించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, హరిప్రసాద్, వెంకటేశ్వర్‌రావు, అబ్దుల్ హాఫిజ్, కరీమ్ బాష, శివశంకర్ స్వామి, సురేష్, జనసేన నాయకులు రవికుమార్, పుల్లయ్య, సాయి కృష్ణ, టిడిపి నాయకులు తిమ్మారెడ్డి, రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ దుకాణాలను తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు



**బేతంచెర్ల, జూలై 9, ప్రభాతవార్త:** పట్టణంలోని వివిధ ఫర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ దుకాణాలను వ్యవసాయశాఖ కమిషనర్ కార్యాలయం డీడీఏ, విజిలెన్స్ సీఐ సునీల్ కుమార్ బృందం మండల వ్యవసాయాధికారి కిరణ్ కుమార్‌తో కలిసి మంగళవారం తనిఖీ చేసి రికార్డులు సరిగాలేని రూ.10లక్షల విలువైన ఎరువుల అమ్మకాలను నిలిపి వే య్ాలని ఆదేశించారు. పట్టణంలోని శ్రీ రేణుకామాత, శ్రీనంది, కోరమాండల్ ఫర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ దుకాణాలను వారు తనిఖీ చేశారు. ఇందులో భాగంగా స్టాక్ బుక్‌లు, ఇన్వాయిస్‌లు, బిల్లులను పరిశీలించారు. రికార్డులు సక్రమంగా లేని కారణంగా దాదాపు రూ.10లక్షల విలువైన ఎరువుల అమ్మకాలను నిలిపివేయాలని నిర్వాహకులను ఆదేశించారు. అయితే ప్రతి సంవత్సరం ఖరీఫ్ సీజన్ ప్రారంభంకాగానే ఇలాంటి తనిఖీలు నిర్వహించడం ఏదో ఒక తప్పును నిర్వాహకుల పై చూపుతున్నట్లు బహిరంగ ప్రకటన చేయడం తప్ప తగిన చర్యలు తీసుకోకపోవడం వల్ల నిలుపుదల చేసిన ఎరువుల అమ్మకాలు కాని, విత్తనాల అమ్మకాలు కాని, ఇతర క్రిమిసంహారక మందుల అమ్మకాలు కాని నిర్వాహకులు యథేచ్ఛగా కొనసాగించడం పరిపాటిగా మారిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# కలెక్టరును మర్యాద పూర్వకముగా కలిసిన యంపి



**నంద్యాల, జూలై 9, ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డి శబరి జిల్లా కలెక్టరు రాజకుమారిని మర్యాదపూర్వకముగా కలిశారు. మంగలవారము ఉదయం కలెక్టరు చాంబరులో యంపి బైరెడ్డి శబరి జిల్లా కలెక్టరు జి.రాజకుమారిని కలిసి పుష్పగుచ్చం అందించి పలు అంశాలను కలెక్టరుతో చర్చించారు.

# మండల కార్యకర్తలతో మంత్రి బీసీ సమావేశం



**అవుకు, జూలై 9, ప్రభాతవార్త:** అవుకు పట్టణంలోని ఎస్ఆర్‌బిసి గేస్ట్‌హౌస్ నందు మంగళవారం రాష్ట్ర ఆర్ అండ్ బి మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మండలంలోని టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్త_లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మొదటగా మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత బీసీ జనార్ధన్‌రెడ్డి మొదటిసారి అవుకు పట్టణానికి విచ్చేసినందుకు మండలంలోని టిడిపి నాయకులు ఘనసా ్వగతం పలికారు. పూలమాలలతో పుష్పగుచ్ఛాలతో ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం మండలంలోని ప్రతి గ్రామ నాయకులతో బీసీ జనార్ధన్‌రెడ్డి ప్రత్యేకంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కాట్రెడ్డి మల్లిఖార్జునరెడ్డి, ఉగ్రసేనారెడ్డి, చల్లా విజయభాస్కర్‌రెడ్డి, మొట్ల రామిరెడ్డి, వెంకటరమణ నాయక్, దంతెల రమణ, దూదేకుల తిక్కన్న, వెంకట్, అరుణ్, జయశివుడు, గుడిపాటి రామకృష్ణ, గుడిపాటి అరవింద్, మండల జనసేన నాయకులు అజిత్‌రెడ్డి, ఎవి ప్రసాద్, స్వాత్రి రాజు, పేరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**వెలుగోడు, జూలై 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మోత్కూరు గ్రామానికి చెందిన పుల్లారెడ్డి గారి శేఖర్‌రెడ్డి మృతి చెందారు. మంగళవారం మధ్యాహ్నం ద్విచక్ర వాహనంపై వెలుగోడు నుండి మోత్కూరుకు వెళుతున్న శేఖరరెడ్డి వేల్పనూరు వెళుతున్న ట్రాక్టర్‌ను తప్పించబోయి ప్రమాదవశాత్తు కిందపడి తీవ్రగాయాలకు గురి అయ్యాడు. చికిత్స నిమిత్తం వెలుగోడు అస్పత్రికి తరలించగా మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గుండె పోటుతో వైకాపా నాయకులు ఈశ్వరరెడ్డి మృతి



**కోడుమూరు, జులై 9, ప్రభాతవార్త :** కోడుమూరు మండలం వర్కూరు గ్రామ మాజీ సర్పంచ్, వైకాపా కీలక నాయకులు ఈశ్వరరెడ్డి (57) మంగళవారం గుండె పోటుతో హఠాన్మరణం చెందారు. ఆయనకు భార్య, కొడుకు, కూతరు ఉన్నారు. గత 2005 సంవత్సరంలో వర్కూరు గ్రామ సర్పంచ్‌గా పనిచేశారు. ప్రస్తుతం కోడుమూరు మండల వైకాపాలో కీలక నాయకులుగా పనిచేస్తూన్నారు. మాజీ కుడా చైర్మన్, కోడుమూరు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్‌రెడ్డికి ముఖ్య సన్నిహితుడుగా ఉంటున్నారు. మధ్యాహ్నం ఆయనకు ఛాతిలో నొప్పి వస్తుందని తెలపడంతో ఆయన సన్నిహితులు హుటా హుటిన స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంకు తీసుకువచ్చి అక్కడ చికిత్స చేస్తూండగానే మృతి చెందారు. దీంతో ఈ విషయం తెలియగానే స్థానిక వైకాపా నాయకులు, వర్కూరు గ్రామ ప్రజలు ఆసుప్రతికి చేరుకొని గంటసేపు కింద తమతో మాట మంతి చేసిన ఈశ్వరరెడ్డి అంతలోనే మృతి చెందారని విచారం వ్యక్తం చేసుకుంటూ కన్నీటి పర్యంతమయ్యారు. ఆ తరువాత అక్కడి నుంచి స్వంత గ్రామమైన వర్కూరులోని ఇంటికి బౌతికాయాన్ని తీసుకొచ్చారు. సర్పంచ్‌గా ఉన్న హయంలో వర్కూరు గ్రామ అభివృద్ధికి ఎంతో సహకరించారు. ఆ తరువాత నుంచి జరిగిన పంచాయితీ ఎన్నికల్లోను, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా వైకాపా నాయకులు ఈశ్వరరెడ్డి నేతృత్వంలో పాలక వర్గ స్థానాలను గెలిపించుకుంటూ గ్రామంలో తనకు సాటి ఎవ్వరూ లేరని నిరూపించుకున్న నాయకులుగా పేరును సంపాదించుకున్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా స్వంత గ్రామానికి కావాల్సిన అభివృద్ధే ధ్యేయంగా పనిచేశారు. నేడు ఆయన మృతి చెందిన వార్త తెలియగానే గ్రామ ప్రజలతో పాటు, వైకాపా నాయకులు కోడుమూరు జడ్పీటీసీ సభ్యులు బరుసు రఘునాథరెడ్డి, క్రిష్ణారెడ్డి, రవికుమార్‌రెడ్డి, రమేష్‌నాయుడు, గోపాల్‌రెడ్డితో పాటు ఆయా గ్రామాల వైకాపా, తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామానికి తరలొచ్చారు. వైకాపా నాయకులు ఈశ్వరరెడ్డి మృతి తీరని లోటని ఆ పార్టీ నాయకులు తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబానికి సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# త్యాగనీరతికి ప్రతీక మొహర్రం



**బనగానపల్లెరూరల్, జూలై 9, ప్రభాతవార్త:** హిందు, ముస్లింల ఐక్యతకు ప్రతీకగా నిలిచే మొహర్రం వేడుకలు ఆదివారం ఎంతో అట్టహాసంగా ప్రారంభమై పీర్ల సందడి మొదలైంది. పది రోజులపాటు జరిగే ఈ సంతాప దినాలు పదవ రోజు షహదత్‌తో ముగుస్తాయి. ఇదిలా ఉండగా హిందువులకు పవిత్ర మాసం, క్రైస్తవులకు జనవరి మాసం ప్రారంభమాసం ఎలాగో అదే విధంగా ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా ముస్లిం సోదరులకు మొహర్రం నెలతో తొలిమాసం ప్రారంభమవుతుంది. హిజ్రీ శకం ప్రకారం 1445వ సంవత్సరం జులహిజ్ చివరి మాసం ముగిసిన వెంటనే చాంద్రమాన కాలాన్ని పాటించే ముస్లింలకు మొహర్రం నెలలో నెలవంక కనిపించగానే 1446 సంవత్సరం ప్రారంభమవుతుంది. అయితే పదేహేను వందల సంవత్సరాల క్రితం ఇదే నెలలో ప్రస్తుత ఇరాక్‌లోని కర్బలాలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, ధర్మ సంస్థాపన కోసం మహమ్మద్ ప్రవక్త మనుమలైన హజరత్ ఇమాం ఉసేన్ కుటుంబీకులు యజీద్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పది రోజులపాటు వీరోచిత పోరాటం చేసి అసువులు భాసిన నెల కావడంతో ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం నూతన సంవత్సరం ప్రథమ మాసం మొహర్రం అయినప్పటికి ఇదే నెలలో ధర్మ పరిరక్షణ కోసం హజరత్ ఇమాం ఉసేన్ కుటుంబీకులు కర్బలాలో పది రోజులపాటు జరిగిన యుద్ధంలో వీరమరణం పొందడంతో వారి త్యాగనీరతికి సంతాప సూచికంగా వారిని గుర్తుకు చేసుకుంటూ పది రోజులపాటు సంతాపదినాలు పాటిస్తారు. అషూర్ ఖానాలో యుద్ధంలో వీరమరణం పొందిన హజరత్ ఇమాం ఉసేన్ వారి కుటుంబీకుల పేరిట ఆలంలను(పీర్లచావిడిలో పీర్లను) కూర్చోబెట్టి ప్రత్యేక ఫాతేహాలు సమర్పిస్తారు. ఆనాడు కర్బలా మైదానంలో ఇమాం ఉసేన్ వారి కుటుంబ సభ్యులు ప్రజాస్వామ్య పరిరక్షణకు చిందించిన రక్తపు చినుకులు వారి త్యాగనీరతిని, ధర్మసేవా పరాయణతను తెలిపే మచ్చుతునకలుగా ప్రతిఒక్కరు మదిలో నిలిచిపోవడంతో ఆ త్యాగమూర్తులను స్మరిస్తూ నివాళిగా పది రోజులపాటు జరుపుకుంటున్న సంస్మరణ మాసం మొహర్రం.

బనగానపల్లెలో మొహర్రం వేడుకలకు ప్రాధాన్యత : రాయలసీమలో మొహర్రం పండుగ వేడుకలను షియా మతస్థులు సంతాప దినాలుగా పాటించిన సున్నీతెగకు చెందిన ముస్లింలు, హిందువులు కూడా పీర్ల పండుగ పేరిట చావిడీలలో పీర్లను కూర్చోబెట్టి ఫాతేహాలను సమర్పించి తమ కోర్కెలు నెరవేరితే ముడుపులు చెల్లిస్తుంటారు. రాయలసీమలో ఈ పండుగను పీర్లపండుగా పిలుస్తారు. ఇకపోతే బనగానపల్లె సంసా ్థనాన్ని స్వాతంత్ర్యానికి పూర్వం హైదరాబాద్‌ను పాలించిన నిజాం వంశీయులైన షియా మతస్థులు పాలించారు. ఈ మేరకు హైదరాబాద్‌లో నిర్వహించినట్లుగానే బనగానపల్లె నవాబులు కూడా ఇక్కడ పది రోజులపాటు మొహర్రం వేడుకలుగా సంతాప దినాలుగా పాటిస్తూ వస్తున్నారు. ఈ ఊరేగింపు కార్యక్రమం ఉదయం 11గంటలకు ప్రారంభమై ఆస్థానం మీదుగా పాతపోలీస్ స్టేషన్, పాతబస్టాండ్, పొట్టిశ్రీరాములు ప్రధాన కూడలి నుంచి జుర్రేరువాగు గట్టుకు చేరుకుని పీర్ల పై నీళ్లు చల్లి దట్టీలను తిరిగి ఒక పెట్టెలో ఉంచడంతో పీర్లపండుగ ముగుస్తుంది. అయితే పీర్ల వెంట షియా ముస్లింలు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కర్బలాలో యజీద్ సైన్యాన్ని ఎదుర్కొన్న హసన్, హుస్సేన్ కుటుంబీకుల యుద్ధ సన్నివేశాలను తలుచుకుంటూ మాతం నిర్వహిస్తారు. ఎద పై చురకత్తులతో రక్తం చిందేలా కొట్టుకుంటూ సాగే ఈ ఊరేగింపును తిలకించేందుకు పెద్దఎత్తున హిందు, ముస్లిం సోదరులు తరలివస్తారు. రెండు తెలుగు రాష్ట్రాల విభజనకు ముందు హైదరాబాద్ తరువాత బనగానపల్లెలోనే ఈ మొహర్రం వేడుకలను ఇంత ఘనంగా నిర్వహిస్తారు. విభజన తరువాత నవ్యాంధ్రలో బనగానపల్లెకే మొదటి ప్రాధాన్యత లభిస్తుంది.